తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్
ఆదివారం
24 మార్చి 2024
సంపుటి : 01
సంచిక : 296
పేజీలు : 8
వెల రూ.5.00
Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# కవితకు మరో మూడ్రోజుల కస్టడీ




విచారణకు సహకరించని కవిత

- రౌస్ అవెన్యూ కోర్టుకు వివరించిన ఇడి
- కస్టడీ ముగియడంతో కోర్టులో హాజరుపర్చిన ఇడి
- ఐదు రోజుల కస్టడీ కోరగా మూడ్రోజులకు అనుమతి
- ఆమె ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటున్నామన్న అధికారులు
- రక్తపోటు పెరిగిందని కోర్టుకు వివరించిన కవిత లాయర్లు

**తరంగాలు-న్యూఢిల్లీ**

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కస్టడీని కోర్టు మరో మూడ్రోజులు పొడగించింది. అలాగే ఆమెకు మెడికల్ చెకప్ చేయిస్తున్నామని ఇడి కోర్టుకు వివరించింది. కస్టడీ ముగియడంతో శనివారం కోర్టులో కవితను మాజరు పర్చిన ఇడి, మరో ఐదు రోజుల కస్టడీ కోరింది. అయితే కోర్టు కేవలం మూడ్రోజులు మాత్రమే అనుమతించింది. అంతకుముందు తమ విచారణకు కవిత సహకరించడం లేదని ఈడీ ఆరోపించింది. సమీర్ మహీంద్రతో కలిపి కవితను ప్రశ్నించాలని తెలిపింది. లిక్కర్ స్కామ్ లో రూ.కోట్లలో కిక్ బ్యాక్‌లు అందాయని ఈడీ పేర్కొంది. సౌత్‌గ్రూప్‌కు రూ.100కోట్లు చేరాయని ఆరోపించింది. కవిత ఫోన్ డేటాను తొలిగించినట్లు తమ దర్యాప్తులో తేలిందని ఈడీ కోర్టుకు తెలియజేసింది. అలాగే ఆమె -మిగతా 2 లో

## మరో ముగ్గురు అభ్యర్థులను ప్రకటించిన కెసిఆర్



హైదరాబాద్ మినహా 16 స్థానాలకు అభ్యర్థుల ఖరారు
-సికింద్రాబాద్‌కు పద్మారావు..భువనగిరికి క్యామ మల్లేశం
-నల్లగొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి పేరు ప్రకటన

**తరంగాలు-హైదరాబాద్,**

లోక్‌సభ ఎన్నికలకు బిఆర్ఎస్ అభ్యర్థుల ఎంపిక పూర్తయ్యింది. హైదరాబాద్ మినహా అన్ని స్థానాలను ప్రకటించారు. దీంతో 16 స్థానాలకు అభ్యర్థుల ఖరారు పూర్తయ్యింది. తాజాగా ముగ్గురు అభ్యర్థులను కెసిఆర్ ప్రకటించారు. తొలుత సికింద్రాబాద్‌కు పద్మారావును తరవాత ఇద్దరు అభ్యర్థులను భారాస ప్రకటించింది. భువనగిరి నుంచి క్యామ మల్లేశ్, నల్గొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి పోటీ చేస్తారని అధినేత కేసీఆర్ ప్రకటించారు. ఇప్పటి వరకు హైదరాబాద్ మినహా అన్ని లోక్‌సభ స్థానాలకు భారాస అభ్యర్థులను ప్రకటించింది. అంతకుముందు సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానానికి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఖరారు చేసింది. పార్టీ సీనియర్ నేత పద్మారావు -మిగతా 2 లో



# హైకోర్టుకు కేజ్రీవాల్

•ఎమర్జెన్సీ విచారణకు విజ్ఞప్తి

**తరంగాలు-న్యూఢిల్లీ**


ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్టైన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తాజాగా హైకోర్టును ఆశ్రయించారు. అరెస్ట్, ఈడీ విధించిన రిమాండ్‌ను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు. తన పిటిషన్‌ను అత్యవసరంగా ఆదివారం లోపు విచారించాలని విజ్ఞప్తి చేశారు. లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు గురువారం రాత్రి అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా ఏడు రోజులు ఈడీ కస్టడీకి కోర్టు అనుమతిచ్చింది. తాజాగా ఈ రిమాండ్‌ను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఎమర్జెనీగా 24 గంటల్లో విచారించాలని ఆయన కోరారు. లిక్కర్ స్కామ్ కేసులో అరవింద్ కేజ్రీవాల్‌కు -మిగతా 2 లో

## తుక్కుగూడలో కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

- హైదరాబాద్ మినహా 16 స్థానాలకు అభ్యర్థుల ఖరారు
- సికింద్రాబాద్‌కు పద్మారావు..భువనగిరికి క్యామ మల్లేశం
- నల్లగొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి పేరు ప్రకటన

**తరంగాలు-హైదరాబాద్,**

లోక్ సభ ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధమవుతోంది. తెలంగాణ నుంచే దేశ వ్యాప్తంగా ప్రచారం ప్రారంభించనుంది. ఏప్రిల్ మొదటి వారంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రచార సభకు రానున్నారు. ఈ సందర్భంగా తుక్కుగూడలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు కాంగ్రెస్ నేతలు కసరత్తు చేస్తున్నారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు. సార్వత్రిక సమరంలో గెలుపే లక్ష్యంగా ఆరోజు మేనిఫెస్టో విడుదల చేయనున్నారు. లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన -మిగతా 2 లో



## ప్రణీత్‌రావు విచారణలో కీలక అంశాలు

ఉన్నతాధికారుల ఇళ్లలో సోదాలు

**తరంగాలు-హైదరాబాద్,**
తెలంగాణలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. ఆరు రోజులుగా మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావును విచారిస్తున్న పోలీసులు కీలక అంశాలు రాబట్టారని తెలుస్తోంది. ఆయన ఇచ్చిన సమాచారం ఆధారంగానే ఉన్నతాధికారుల ఇళ్లల్లో సోదాలు చేస్తున్నారు. అప్పటి ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, అడిషనల్ చీఫ్ భుజంగరావు, మాజీ డీసీపీ రాధాకిషన్, డీఎస్పీ తిరుపతన్న పేర్లు ప్రణీత్‌రావు -మిగతా 2 లో



## గొర్రెల పంపిణీ స్కీమ్ స్కామ్

●అధికారుల విచారణలో పలు వివరాల వెల్లడి

**తరంగాలు- హైదరాబాద్,**
గొర్రెల పంపిణీ స్కీమ్ స్కామ్ కేసులో జాయింట్ డైరెక్టర్ అంజిలప్ప , అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణయ్యలను అవినీతి నిరోధక శాఖ అధికారులు మొదటి రోజు కస్టడీలో విచారించారు. ఉదయం 11 గంటల నుంచి బంజారాహిల్స్ ఏసీబీ కార్యాలయంలో ఈ విచారణ -మిగతా 2 లో



## చదువు మానేసి గంజాయి వ్యాపారం

ముఠాగా ఏర్పడ్డ ఐదుగురు యువకులు
జగిత్యాల ఘటనలో వివరాలు వెల్లడించిన ఎస్పీ

**తరంగాలు-జగిత్యాల**

చదువు మానేసి గంజాయి వ్యాపారం చేసేందుకు ముఠాగా ఏర్పడ్డ ఐదుగురు యువకులు వ్యవహారంపై జగిత్యాల ఘటనలో వివరాలు వెల్లడించారు. జగిత్యాలలో తీవ్ర కలకలం సృష్టించిన డ్రగ్స్ కేసులో తాజాగా మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 10వ తరగతి -మిగతా 2 లో

# కెసిఆర్ మౌనం పై ఆంతర్యం ఏమిటి ?



- కవిత అరెస్ట్‌పై కెసిఆర్ ఎందుకు స్పందించలేదు
- కవిత అరెస్ట్‌కు తెలంగాణకు సంబంధం ఏమిటి
- కేజ్రీవాల్ అరెస్ట్ చీకటి రోజు ఎలా అవుతుంది
- అరెస్ట్‌లతో బిజెపికి ఏం సంబంధమో చెప్పాలి
- తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి
- హైదరాబాద్‌లో ప్రతి ఒక్కరూ ఓటేయాలని పిలుపు
- దొంగలను ఎదరించిన తల్లీ కూతుళ్లకు కేంద్రమంత్రి అభినందన

**తరంగాలు-హైదరాబాద్,**

తప్పు చేసిన వారిని అరెస్టు చేస్తే కక్ష సాధింపు ఎలా అవుతుందో కేసీఆర్ సమాధానం చెప్పాలని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కవిత అరెస్ట్‌కు తెలంగాణకు సంబంధం ఏమిటని ప్రశ్నించారు. శనివారం నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దిల్లీ మద్యం కుంభకోణం కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థలు పలుమార్లు నోటీసులు ఇచ్చినా.. సమాధానం ఇవ్వకుండా తప్పించుకున్నారన్నారు. దిల్లీ లిక్కర్ స్కామ్‌లో సాక్ష్యాలు ఉన్నాయి. ఈ కేసులో తమ కుటుంబానికి, దిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు సంబంధం లేదని కేసీఆర్ చెప్పగలరా అని ప్రశ్నించారు. మద్యం పాలసీలో దిల్లీలోని ఆప్ ప్రభుత్వం అవకతవకలు చేసింది. దిల్లీలో తీగ -మిగతా 2 లో

## మరో ముగ్గురు అభ్యర్థులను ప్రకటించిన కెసిఆర్

(మొదటి తరువాయి)

గౌడ్‌ను బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎంపి అభ్యర్థిగా ఎంపిక చేశారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో శనివారం ఆయన పార్లమెంట్ నియోజకవర్గ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయం మేరకు సికింద్రాబాద్ అభ్యర్థిగా పద్మారావు పేరును ఖరారు చేశారు. ఇప్పటి వరకు 14 స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించింది. భువనగిరి, నల్గొండ, హైదరాబాద్ పార్లమెంట్ స్థానాలకు ఇంకా అభ్యర్థులను ప్రకటించాల్సి ఉన్నది. మొన్నటి ఎన్నికల్లో పద్మారావు గౌడ్ ఎమ్మెల్యేగా గెలిచారు. గతంలో డిప్యూటి స్పీకర్‌గా కూడ ఆపనిచేశారు. వివాద రహితుడిగా పేరుంది. తలసాని కుటుంబం నుంచి ఎవరు కూడా ముందుకు రాకపోవడంతో పద్మారావును ఎంపిక చేయాల్సి వచ్చింది. ఇకపోతే ఇప్పటికే నాగర్‌కర్నూల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మెదక్ నుంచి వెంకట్రామిరెడ్డి, మహబూబ్‌నగర్ నుంచి మన్నె శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ నుంచి వినోద్ కుమార్, పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్, జహీరాబాద్ నుంచి గాలి అనిల్ కుమార్, ఖమ్మం నుంచి నామా నాగేశ్వర్ రావు, చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత, మల్కాజ్‌గిరి నుంచి రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ నుంచి ఆత్రం సక్కు, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్, వరంగల్ నుంచి కడియం కావ్య పోటీ చేయనున్నారు. పలువురు ఎంపిలు ఇప్పటికే పార్టీలు మారారు. దీంతో బిఆర్ఎస్ నుంచి పోటీ చేయడానికి ఎవరు కూడా ముందుకు రాలేదు.

## ప్రణీత్‌రావు విచారణలో కీలక అంశాలు

(మొదటి తరువాయి)

చెప్పినట్టు తెలుస్తోంది. ఆయన చెప్పిన సమాచారంతో ఈ నలుగురి ఇళ్లల్లో పోలీసులు సోదాలు చేశారు. రాత్రి నుంచి ఈ సోదాలు జరిగాయి. వారి వద్ద నుంచి ల్యాప్‌టాప్‌లు, ఐ ప్యాడ్‌లు, ఇతర డాక్యుమెంట్స్ స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం అందుతోంది. ప్రస్తుతం ప్రభాకర్‌రావు, రాధాకిషన్ పరారీలో ఉన్నట్టు పోలీసులు చెప్పుకుంటున్నారు. వాళ్లిద్దరు వ్యక్తిగత పనులపై విదేశాలకు వెళ్లాలని సన్నిహితులు అంటున్నారు. మొత్తానికి ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తెలంగాణలో మాత్రం పెను సంచలనంగా మారుతున్నట్టే కనిపిస్తోంది. మరోవైపు ఆరు రోజులుగా ప్రణీత్‌రావును విచారించిన పంజాగుట్ట పోలీసులు ఇవాళ ఏడో రోజు కూడా ప్రశ్నించనున్నారు. సాయంత్రానికి ఉస్మానియా ఆసుపత్రిలో పరీక్షలు చేసిన తర్వాత న్యాయమూర్తి ముందు ఉంచుతారు. అనంతరం మరోసారి కస్టడీకి కోరడమో... రిమాండ్‌కు పంపించడమో జరగనుంది.

## హైకోర్టుకు కేజ్రీవాల్

(మొదటి తరువాయి)



ఈడీ అధికారులు వరసగా తొమ్మిది సార్లు సమన్లు జారీచేశారు. 9 సార్లు ఆయన సమన్లను దాటవేశారు. అరెస్ట్ విషయంలో జోక్యం చేసుకోలేమని.. విచారణ నుంచి స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించడంతో గురువారం రాత్రి కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారు. ఇక శుక్రవారం రౌస్ అవెన్యూ కోర్టు కేజ్రీవాల్‌ను 7 రోజుల ఈడీ కస్టడీకి ఇచ్చింది. తన అరెస్ట్, రిమాండ్ అక్రమం అని కేజ్రీవాల్ పిటిషన్‌లో ఆరోపించారు. తనను వెంటనే విడుదల చేయాలని పిటిషన్‌లో ఆయన కోరారు. ఇక లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్ ముఖ్య కుట్రదారు అని ఈడీ రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. కేజ్రీవాల్ మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవితతో సంప్రదింపులు జరిపారని ఆరోపించింది. ఢిల్లీలో న్యూ లిక్కర్ పాలసీ రూపకల్పనలో ముఖ్యమంత్రి ప్రమేయం ఉందని పేర్కొంది. ఇదిలా ఉంటే లిక్కర్ స్కామ్‌తో తనకేం సంబంధం లేదని అరవింద్ కేజ్రీవాల్ తోసిపుచ్చుతున్నారు. మరీ తాజా పిటిషన్‌పై హైకోర్టు ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

## చదువు మానేసి గంజాయి వ్యాపారం

(మొదటి తరువాయి)

విద్యార్థినులు గంజాయికి బానిసవ్వడం చూసి నివ్వెరపోయిన పోలీసులు.. వెంటనే విచారణ చేపట్టి, నిందితులను పట్టుకున్నారు. ఐదుగురు సభ్యులతో కూడిన ముఠాని అరెస్టు చేశారు. వీళ్లందరు చదువు మానేసి.. గంజాయి విక్రయిస్తున్నారని తెలిసింది. విశాఖపట్నం నుంచి గంజాయి తీసుకొచ్చి.. జగిత్యాలలో చిన్న ప్యాకెట్స్ రూపంలో అమ్ముతున్నట్టు వెల్లడైంది. ఈ విషయాలను ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ మీడియాకు వెల్లడించారు. జగిత్యాలలో ఈ గంజాయి ముఠాని అరెస్టు చేశామని తెలిపారు. ఇదిలావుండగా.. ఓ విద్యార్థిని తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో జగిత్యాలలో డ్రగ్స్ బాగోతం బయటపడింది. తన కూతురి ప్రవర్తనలో తేడా రావడంతో.. గంజాయికి బానిసైందన్న విషయం తెలుసుకొని, ఆయన పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టగా.. షాకింగ్ నిజాలు వెలుగులోకి వచ్చాయి. మొత్తం 10 మంది విద్యార్థినులు గంజాయికి బానిసైనట్లు తేలింది. దీని వెనుక ఓ సెక్స్ రాకెట్ ముఠా ఉందని.. ఆ బాలికల్ని రేవ్ పార్టీలకు కూడా పంపేవారని తెలిసింది. ఈ నేపథ్యంలోనే.. మరింత లోతుగా దర్యాప్తు చేపట్టి, ఎట్టకేలకు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీరి వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా డ్రగ్స్ వ్యాపారం ఎక్కడిదాకా వ్యాపించి ఉంది? అనే కోణాల్లో విచారిస్తున్నారు.

## గొర్రెల పంపిణీ స్కీమ్ స్కామ్

(మొదటి తరువాయి)



కాంట్రాక్టర్ మోయిదుద్దీన్‌కి గల సంబంధాలపై ఆరా తీశారు. వీళ్లిద్దరు కలిసి ఏకంగా రూ.2.10 కోట్ల నిధులను కొట్టేశారని ఏసీబీ గుర్తించింది. గొర్రెల పంపిణీ స్కీమ్‌లో విడుదలైన నిధులకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇదే సమయంలో.. అంజిలప్ప ఆస్తులపై కూడా విచారిస్తున్నారు. మొత్తం ఐదు రోజుల పాటు అంజిలప్పను ఏబీబీ విచారించనుంది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కస్టడీ విచారణకు కోర్టు అనుమతి ఇచ్చింది. సాయంత్రం 6 గంటలకు తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించాలని న్యాయస్థానం ఆదేశించింది

# కవితకు మరో మూడ్రోజుల కస్టడీ

(మొదటి తరువాయి)

కుటుంబ సభ్యుల వివరాలను ఇవ్వడం లేదని ఈడీ తరఫు లాయర్ ఆరోపించారు. కవిత మేనల్లుడి వ్యాపారానికి సంబంధించిన వివరాలు అడినట్లు ఈడీ తెలిపింది. ప్రస్తుతం కవిత మేనల్లుడి ఇంట్లో సోదాలు జరుగుతున్నాయని ఈడీ పేర్కొంది. కవితను ఆమె మొబైల్ ఫోన్‌కు సంబంధించిన ఫోరెన్సిక్ సైన్స్ నివేదికతో విచారిస్తున్నామని ఈడీ తరఫు లాయర్ తెలియజేశారు. సోదాల్లో మేనల్లుడి ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అంతకుముందు మీడియాతో మాట్లాడిన కవిత ఈ కేసుల రాజకీయ కోణంలో కుట్ర కేసుగా అభివర్ణించారు. ప్రస్తుతం కవిత ఈడీ విచారణను ఎదుర్కుంటున్నారు. అయితే విచారణ సమయంలో కవిత తీవ్రమైన రక్తపోటును ఎదుర్కుం టున్నారు. ఈ క్రమంలో ఆరోగ్య పరిస్థితికి సంబంధించి పీఎంఎల్ఏ కోర్టులో కవిత పిటిషన్ దాఖలు చేశారు. మందులు వాడుతున్నప్పటికీ రక్తపోటు నియంత్రణలోకి రావడం లేదని, ఈడీ అధికారులు వైద్య పరీక్షలు నివేదికలు అందించడం లేదని పిటిషన్‌లో తెలిపారు. వైద్య పరీక్షలు నివేదికలిచ్చేలా ఈడీకి ఆదేశాలు ఇవ్వాలని న్యాయస్థానంలో కవిత పిటిషన్ దాఖలు చేశారు. మెడికల్ రికార్డ్స్ రిపోర్ట్స్ అందించాలంటూ ఎమ్మెల్సీ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కు సంబంధించి ఈనెల 15 నుంచి కవిత ఈడీ కస్టడీలో ఉన్నారు. కస్టడీలో తనకు నిర్వహించిన మెడికల్ రిపోర్ట్స్ అందించాలని పిటిషన్‌లో కోరారు. అరెస్ట్ అయిన 15వ తేదీ నుంచి హైపర్ టెన్షన్‌తో కవిత ఇబ్బంది పడుతున్నారు. 15న న్యాయమూర్తి ముందు హాజరుపరిచిన సమయంలోనే హైపర్ టెన్షన్ విషయాన్ని తన న్యాయవాదికి కవిత చెప్పారు. ఆ విషయాన్ని కవిత తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లడంతో కవిత తరపు న్యాయవాదు లకు మెడికో లీగల్ రిపోర్ట్ అందించాలని ఈడీని న్యాయమూర్తి ఆదేశించారు. అయితే కోర్టు ఆదేశించిన తర్వాత కూడా కేవలం 15 ,16వ తేదీల మెడికల్ రిపోర్ట్ మాత్రమే అందించారని కవిత పిటిషన్‌లో వెల్లడించారు. తన తరపు న్యాయవాదులు కోరినప్పటికీ కస్టడీలోకి తీసుకున్నప్పటి నుంచి మెడికో లీగల్ రిపోర్ట్‌లు అందించలేదని తెలిపారు. 15, 16వ తేదీల్లో అందించిన మెడికల్ రిపోర్ట్స్‌లో రక్తపోటు 186/103 గా ఉందని, రక్తపోటుగంత్రణ కోసం చిన్నపాటి ఇంజక్షన్ ఇచ్చినప్పటికిని రక్తపోటు 146/96 గా ఉందని ఎమ్మెల్సీ పిటిషన్‌లో పేర్కొన్నారు. హైపర్ టెన్షన్ తగ్గించేందుకు మెడిటేషన్ చేస్తున్నప్పటికీ తగిన ఫలితాలు కనిపించడం లేదని తెలిపారు. కస్టడీలో హైపర్ టెన్షన్ నియంత్రణలోకి రావడం లేదని.. 15వ తేదీ నుంచి అన్ని వైద్య పరీక్ష నివేదికను అందించాలని కవిత తన పిటిషన్ కోరారు. మరోవైపు ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవిత ఈడీ కస్టడీ విచారణ శనివారంతో ముగియనుండగా ఇడి కస్టడీని కోర్టు మరో మూడ్రోజులు పెంచింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఈడీ కస్టడీ మరో మూడ్రోజులు పొడిగించడం జరిగింది. అరెస్ట్ తర్వాత ఏడు రోజులపాటు ఈడీ కస్టడీకి తీసుకున్న సంగతి తెలిసిందే. కస్టడీ ముగియడంతో ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో కవితను ఈడీ అధికారులు హాజరు పరిచారు. విచారించాల్సింది ఇంకా చాలా ఉందని.. ఈ కస్టడీలో కవిత నుంచి ఎలాంటి సమాచారం రాలేదని కోర్టుకు తెలపడంతో మూడ్రోజులపాటు కస్టడీకి న్యాయస్థానం ఒప్పుకుంది. కాగా.. ఐదు రోజుల కస్టడీ కావాలని కోరగా కోర్టు మాత్రం మూడ్రోజులకే అనుమతిచ్చింది. ఇదే కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను కూడా ఆరు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోర్టును కోరారు. దీని బట్టి చూస్తే కేజ్రీవాల్, కవితను కలిపి విచారించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఈ నెల 15న ఎమ్మెల్సీ కవితను ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. గత శనివారం ఆమెకురు వారం రోజులపాటు రౌస్ అవెన్యూ కోర్టు కస్టడీ విధించింది. నేటితో కస్టడీ ముగియడంతో మధ్యాహ్నం 12.30 గంటలకు మళ్లి కోర్టులో ప్రవేశపెట్టనుంది. కాగా, హైదరాబాద్‌లోని కవిత బంధువుల ఇండ్లపై ఈడీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే తనపై తప్పుడు కేసులు పెట్టారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అదుపులో ఉన్న కవిత.. కోర్టుకు వెళ్లే ముందు మీడియాతో మాట్లాడారు. తనపై కావాలని తప్పుడు కేసులు పెట్టారన్నారు. ఇది నకిలీ కేసు అని, పొలిటికల్ కుట్ర అని ఆరోపించారు. విచారణ సమయంలో అడిగిందే మళ్లీమళ్లీ అడుగుతున్నారని అన్నారు. ఈ కేసుపై చట్టపరంగా పోరాడుతామని అన్నారు. కవితను మరో ఐదు రోజుల పాటు ఈడీ కస్టడీకి ఇవ్వాలని ఈడీ కోరింది. మెడికల్ టెస్టులు నిర్వహిస్తున్నామని కోర్టుకు ఈడీ వివరించింది. ఈడీ కస్టడీలో ఉన్న కవితను చూసేందుకు ఆమె భర్త అనిల్, ఇద్దరు కుమారులు రౌస్ అవెన్యూ కోర్టుకు వచ్చారు. బీఆర్ఎస్ నేతలు కూడా కోర్టు వద్దకు వచ్చారు. ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, సురేష్ రెడ్డి, మాలోత్ కవిత, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, పలువురు జాగృతి, బీఆర్ఎస్ శ్రేణులు వచ్చారు

# కెసిఆర్ మౌనం పై ఆంతర్యం ఏమిటి

(మొదటి తరువాయి)

లాగితే తెలంగాణలో దొరికింది. కేజ్రీవాల్, కవిత అరెస్టును దేశమంతా సమర్థిస్తోంది. ఈ కేసుకు సంబంధించి కేసీఆర్‌తో చర్చకు మేం సిద్ధం. అక్రమాలను ఆధారాలతో సహా నిరూపిస్తా. కేజ్రీవాల్ తప్పు లేదని కేసీఆర్ నిరూపించగలరా అని నిలదీసారు. కవిత అరెస్టుకు తెలంగాణ రాజకీయాలకు సంబంధం లేదని అన్నారు. కేజ్రీవాల్ అరెస్టును ఖండించిన కేసీఆర్.. కవిత అరెస్టుపై ఎందుకు స్పందించలేదన్నారు. కవిత అరెస్టు విషయంలో కేసీఆర్ మౌనానికి కారణమేంటో ప్రజలకు చెప్పాలి. కాళేశ్వరం అవినీతిపై దమ్ముంటే సీఎం రేవంత్‌రెడ్డి సీబీఐ విచారణ జరిపించాలన్నారు. తెలంగాణలోని 17పార్లమెంట్ స్థానాల్లో భాజపా ఒంటరిగానే పోటీ చేస్తుందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తాజాగా మాజీ సీఎం కేసీఆర్‌కు ఓ సూటి ప్రశ్న సంధించారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్‌ను ఖండించిన కేసీఆర్.. కూతురు కవిత అరెస్ట్‌పై ఎందుకు స్పందించలేదని నిలదీశారు. కవిత అరెస్ట్ విషయంలో కేసీఆర్ మౌనానికి గల కారణమేంటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ మార్పులో కవిత ప్రమేయం ఉందని ఈడీ చెప్తోందని, అందుకే ఆమెను అరెస్ట్ చేయడం జరిగిందని చెప్పారు. కవిత అరెస్ట్‌తో బీజేపీకి గానీ, కేంద్ర ప్రభుత్వానికి గానీ ఎలాంటి సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. లిక్కర్ పాలసీని మార్చినందుకు ఆప్ ఆద్మీ పార్టీకి నిధులు సమకూరాయని చెప్పిన కిషన్ రెడ్డి.. కవిత అరెస్ట్‌పై బీఆర్ఎస్ అవాస్తవాలను ఖండించారు. అవినీతి చేసిన ముఖ్యమంత్రిని అరెస్ట్ చేస్తే.. బ్లాక్ డే ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఇందుకు కేసీఆర్ సమాధానం చెప్పాలని అడిగారు. కుటుంబ రాజకీయాలు, వారసులు ప్రజాప్రతినిధులు అవటం కూడా బ్లాక్ డేనేనా? అని ప్రశ్నించారు. తెలంగాణలో దోచుకున్నట్లు.. కేసీఆర్ కుటుంబం ఢిల్లీలో కూడా దోచుకుందని సంచలన ఆరోపణలు గుప్పించారు. కవిత అరెస్ట్‌తో తెలంగాణకు ఎలాంటి సంబంధం లేదని.. ఆమె అరెస్ట్‌తో తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి మార్పు రాదని తేల్చి చెప్పారు. తెలంగాణలో లిక్కర్ అమ్మకాలపై రాహుల్ గాంధీ టాక్స్ వేస్తున్నారని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో తీగ లాగితే ఢిల్లీలో డొంక కదులుతోందని..

తెలంగాణ లిక్కర్ పాలసీలనే ఢిల్లీ ప్రభుత్వం అనుసరించిందని తెలిపారు. అభ్యర్థి ఎవరైనా సికింద్రాబాద్ పార్లమెంట్‌లో గెలుపు తనదేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం తన దృష్టి ప్రచారంపైనే ఉందని, అభ్యర్థి ఎవరైనా తనకు భయం లేదని అన్నారు. సికింద్రాబాద్ సహా.. అన్ని లోక్‌సభ స్థానాల్లో బీజేపీ గెలుస్తుందని నమ్మకం వెలిబుచ్చారు. బీఆర్ఎస్ అవసరం తెలంగాణకు లేదని.. తమకు కాంగ్రెస్ పార్టీతోనే పోటీ అని పేర్కొన్నారు. ఇదిలావుంటే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మే 13వ తేదీన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఓటింగ్ సమయంలో హైదరాబాద్ నగరంలో ఏ ఎన్నిక వచ్చిన 40శాతం మించి పోలింగ్ జరగడం లేదని చెప్పారు. ఈ సారి ఎంపీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో ఓటింగ్ శాతం పెరగాలని కోరారు. సౌకర్యాలు లేవని ప్రతీ ఒక్కరూ విమర్శిస్తారని.. కానీ ఓటు ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. విమర్శించడానికి ఎంత హక్కు ఉందో ఓటు వేసే బాధ్యత కూడా అంతే ఉందని గుర్తించాలని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ కుటుంబ సభ్యులతో చర్చించి అభివృద్ధి చేసే నేతలకు ఓటువేయాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పాకిస్తాన్ వాళ్లకు ఆడిందే ఆట, పాడిందే పాటగా మారిందని విమర్శించారు. గత తొమ్మిదిన్నరేళ్లుగా పాకిస్తాన్‌కి సంబంధించిన ఐఎస్ఐ ఉగ్రవాదులు దేశంలో చొరబడకుండా ప్రధానమంత్రి నరేంద్రమోదీ చర్యలు తీసుకున్నారని వివరించారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధాన్ని ఆపి.. ఆ దేశంలో చిక్కుకున్న 25 వేల మంది భారతీయులను స్వదేశానికి మోదీ తీసుకొచ్చారని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో దేశం ఎలా ఉంది.. మోదీ హయాంలో దేశం ఎలా ఉందో తేడా చూసి లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేయాలని కిషన్ రెడ్డి కోరారు. ఇదిలావుంటే బేగంపేటలోని ఓ ఇంట్లో చోరీకి వచ్చిన దుండగులను చాకచక్యంగా తరిమేసిన ఘటన సమాజానికి స్ఫూర్తిదాయకమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జైన్ కాలనీలో దోపిడికీ ప్రయత్నించిన దొంగలతో తెగువ చూపి పోరాడిన తల్లికూతుళ్లని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అభినందించారు. ఈ ఘటనలో ధైర్య సాహసాలు ప్రదర్శించిన అమిత, భవి లకు కేంద్ర ప్రభుత్వం తరఫున ప్రశంసా పత్రాలను అందజేశారు. తుపాకీతో బెదిరించి దోపిడీకి యత్నించిన దొంగలను అడ్డుకొని వారిని ప్రతిఘటించి పోరాడిన తల్లి కూతుర్లు మహిళలకు ఆదర్శప్రాయమని అన్నారు. ప్రతి మహిళ విపత్కర సమయాలలో ఆత్మ రక్షణ నిమిత్తం ఎదుర్కొనేందుకు యుద్ధ కళలను నేర్చుకోవాలని సూచించారు. నారి శక్తి అంటే ఏంటో తల్లి కూతుర్లు నిరూపించారని ఆయన వారిని పొగిడారు. విద్యాసంస్థలలో చిన్ననాటి నుండి విద్యార్థినులకు మార్షల్ ఆర్ట్స్ నేర్పించే విధంగా ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.

## తుక్కుగూడలో కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

(మొదటి తరువాయి)



తరువాత కాంగ్రెస్ ఏర్పాటు చేస్తున్న మొదటి సభ ఇదే కావడంతో ఆ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సభ సక్సెస్ చేయడానికి నేతలు కష్టపడుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర మంత్రులు తుక్కుగూడ మైదానాన్ని సందర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు మందు కూడా తుక్కుగూడలో సోనియా తదితరులతో భారీ బహిరంగ సభ నిర్వహించి ఆరు గ్యారెంటీలను ప్రకటించారు. ఈ క్రమంలో అదే సెంటిమెంటుతో తెలంగాణ కాంగ్రెస్ ఏప్రిల్ మొదటి వారంలో తుక్కుగూడలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీతోపాటు పలువురు ఏఐసీసీ ముఖ్యనాయకులు హాజరవుతారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇటీవల ఏఐసీసీ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోను తెలుగులో ఇక్కడ మల్లికార్జున ఖర్గే విడుదల చేస్తారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత ఏర్పాటు చేస్తున్న ఈ సభ నుంచే ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెట్టనున్నట్టు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇతర ముఖ్య నాయకులు కలిసి నిర్ణయం తీసుకున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

## ఆధార్ అడ్రస్ మారితే అన్నింట్లోనూ మార్పు

### –డిజిలాకర్‌లో మార్పులపై కేంద్రం ఆలోచన



తరంగాలు–న్యూఢిల్లీ,

ఆధార్‌లో చిరునామాను మారిస్తే అన్ని పత్రాల్లోనూ ఆటోమేటిక్‌గా మారిపోయే వెసులుబాటును కేంద్రం అందుబాటులోకి తీసుకువచ్చే ఆలోచనలో ఉంది. ఇందుకు అనుగుణంగా డిజిలాకర్‌లో మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. ఇది అందుబాటులోకి వస్తే ఒక్క ఆధార్‌లో మార్చుకుంటే సరిపోతుందని చెబుతున్నారు. మారిన చిరునామాను ఆధార్‌లో అప్‌డేట్ చేస్తే సరిపోతుంది. దీంతో పాన్‌కార్డు, ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్స్, బీమా పత్రాలు, ధ్రువీకరణ పత్రాలు వంటి అన్ని పత్రాల్లోనూ చిరునామా దానంతట అదే మారేలా డిజిలాకర్‌ను సులభతరం చేసేందుకు యుఐడిఎఐ యత్నిస్తోంది. ఆయా ప్రభుత్వ విభాగాల సహకారంతో దీన్ని సాకారం చేయనుంది. ఆధార్ కార్డులో చిరునామా మారితే డిజిలాకర్‌లో స్టోర్ అయిన డ్రైవింగ్ లైసెన్స్‌లోనూ చిరునామా మారేలా ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖతో చర్చలు ఆరంభించింది. ఆదాయ పన్ను శాఖ సహకారంతో పాన్ కార్డులోనూ ఇలాంటి మార్పులకు వీలు కల్పించటంపై దృష్టి సారించింది. ప్రస్తుతం ఆధార్‌కార్డులో చిరునామా మారితే మిగతా పత్రాల్లో వివరాలను విడివిడిగా అప్‌డేట్ చేసుకోవాల్సి వస్తోంది. ఉదాహరణకు– డ్రైవింగ్ లైసెన్స్‌లో చిరునామాను మార్చుకోవాలంటే కేంద్రీకఅత పోర్టల్‌లో విడిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తును నింపి, రవాణా శాఖ కార్యాలయ అధికారులకు సమర్పించాల్సి వుంటుంది. అయితే ఈ కొత్త విధానం అందుబాటులోకి వస్తే ఇటువంటి ఇబ్బందులు వుండవని యుఐడిఎఐ వెల్లడిస్తోంది. దీంతో అన్ని పత్రాల్లోనూ మార్చేందుకు వేర్వేరు కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# విప్లవ వీరులకి ఘన నివాళి

**-భగతసింగ్,రాజ్ గురు, సుకుదేవ్ 93వ వర్ధంతి**
**-పోరాట యోధులకు ఘనంగా నివాళులర్పించిన కోల నవీన్ కుమార్**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా వైరా

స్వేచ్ఛ స్వాతంత్రం సమానత్వం కై పోరాడుతూ 23 ఏళ్ల వయసులో దేశం కోసం నిండు ప్రాణాలు అర్పించిన విప్లవ వీరులైన భగత్ సింగ్,రాజుగురు,సుఖదేవుల యొక్క పోరాట స్ఫూర్తితో రానున్న కాలంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై నేటి యువత పోరాడాలని మాజీ విద్యార్థి సంఘ నాయకులు కోల నవీన్ కుమార్ యువతకు పిలుపునిచ్చారు స్థానిక కొణిజర్ల మండలం చిన్నగోపతి గ్రామంలో నిర్వహించిన వర్ధంతి సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కులమతాల పేరుతో ఘర్షణలను సృష్టించి ప్రజల ఐక్యతను దెబ్బ తీసే సిఎ ఎ,ఎన్ ఆర్ కి మతోన్మాద కుట్రలను విద్యార్థి యువతరం పోరాడాలని పిలుపునిచ్చారు దేశంలో,రాష్ట్రంలో ఉపాధి లేక యువత నిరుద్యోగంతో అల్లాడుతుంటే ఉపాధి అవకాశాలను కల్పించకుండా ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం అమ్ముకుంటూ నిరుద్యోగులను రోడ్డుమీదికి లాగే ప్రయత్నం చేస్తుందన్నారు దేశభక్తి ముసుగులో ఉగ్రవాదం ,మనువాదం అనే ట్యాగులను మెడలో వేసి మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు గడచిన పదేళ్ల కాలంలో దేశం అభివృద్ధి చేయకపోగా రైతుల నడ్డివిడిచే నల్ల చట్టాలను రూపొందించారని గుర్తు చేశారు పారిశ్రామిక,కార్పొరేట్ పెట్టుబడిదారులకు ఈ దేశం నమ్ముకుంటూ పోతున్న నరేంద్ర మోడీని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గద్దె దించేందుకు యువత సిద్ధంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు వంశీ కుమార్ చింటూ ప్రవీణ్ ఇల్లారపు ఉపేందర్ ప్రశాంత్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు



# చెక్ పోస్టుల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం :

చెక్‌పోస్ట్‌ల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. లోక సభ సాధారణ ఎన్నికల సందర్భంగా కూసుమంచి మండలం నాయకన్ గూడెం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను శుక్రవారం కలెక్టర్ తనిఖీ చేశారు. చెక్ పోస్టు ఏర్పాట్లు, వాహనాల తనిఖీ రిజిష్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పటిష్ట నిఘా చర్యలు చేపట్టి విస్తృత తణిఖీలు నిర్వహించాలని, నగదు, మద్యం రవాణాను నియంత్రించాలని అన్నారు. పోలీసు సిబ్బంది విధులు నిర్వహణ, ఎన్ని వాహనాలు తనిఖీ చేసింది అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆయన తెలిపారు.వాహనాల తనిఖీ సంబంధించి రిజిస్టర్ లో ఏ వాహనం, నెంబరు, సమయం నమోదు చేయాలన్నారు.ప్రతి చెక్ పోస్ట్ లో వీడియోగ్రఫీ కి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అప్రమత్తంగా వుంటూ, 24 గంటల పటిష్ట నిఘా పెట్టాలని ఆయన అన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఇఇ వెంకట్ రెడ్డి, కూసుమంచి ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి , తహసీల్దార్ సురేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌళిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శనివారం కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి, ఖమ్మం అర్బన్ మండలం బల్లెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలాజినగర్ యూపీహెచ్ కాలనీలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఖానాపురం లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, రన్నింగ్ వాటర్ తో టాయిలెట్ తదితర అన్ని మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాల పాఠశాలలకు వెంటనే నిర్మించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకే లోకేషన్ లో ఒకటికి మించి ఎక్కువ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఉన్నచోట, క్యూ రద్దీ, భద్రతా సమస్యలు తలెత్తకుండా వేర్వేరు బ్లాకులో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం లోపల ఫ్యాన్లు, లైట్లు వుండేలా, కేంద్రం వెలుపల వెలుతురు వుండేలా లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్లకు, పోలింగ్ సిబ్బంది కి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా నగరపాలక సంస్థ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, డిఇ ధరణి, రామకృష్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నూనె గింజలు, ఉద్యాన పంటలను పండించే రైతులను ప్రోత్సాహించాలి

**-తుమ్మల యుగంధర్**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

ఢిల్లీలోని భారత ప్రభుత్వ హార్టికల్చర్ కమిషనర్ ప్రబత్ కుమార్ ని, ఆయిల్ సీడ్స్ కమిషనర్ అజిత్ కుమార్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. కార్పొరేషన్ లో మిగులు ఉన్న బడ్జెట్ ను తెలంగాణ రాష్ట్రనికి,ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో ఎక్కువగా అంతర్ పంటగా శెనగ, వేరు శెనగ, ప్రొద్దుతిరుగుడు వంటి పలురకాల పంటలను పండించేందుకు రైతులకు ప్రభుత్వం నుండీ ప్రోత్సాహకం లభించాలి అని వివరించి మిగులు బడ్జెట్ నీ విడుదల చేయాలి అని కోరారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మోడీ

**-కేజ్రీవాల్ అరెస్టుపై వామపక్షాల నిరసన**
**-విపక్షాలపై దాడే మోడీ లక్ష్యమన్న నేతలు**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

ప్రజాస్వామ్యాన్ని మోడీ ప్రభుత్వం ఖూనీ చేస్తుందని ప్రశ్నించే వారిని, విపక్ష నేతలను మోడీ లక్ష్యంగా ఎంచుకుని పని చేస్తున్నారని వామపక్షాల నేతలు ఆరోపించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టుకు నిరసనగా సిపిఐ, సిపిఎం, సిపిఐ(ఎంఎల్) మాస్లైన్, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఖమ్మం పాత బస్టాండ్ సెంటర్లో శనివారం నిరసన, ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చేందుకే విపక్షాలపై మోడీ దాడి చేస్తున్నారని ఈడి, సిబిఐ ద్వారా అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో అవినీతి లేదా అని ఆయన ప్రశ్నించారు. కేవలం ఎన్నికల్ల-లబ్ధి పొందెందుకే అక్రమ కేసులు బనాయిస్తున్నారని ప్రసాద్ తెలిపారు. అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను రాజకీయ సంస్థలుగా మార్చి బిజెపి అనుకూల చర్యలు తీసుకునేవిధంగా మోడీ ప్రోత్సహిస్తున్నారని ప్రసాద్ తెలిపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మునుపెన్నడు లేనివిధంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. సిపిఎం జిల్లా నాయకులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం సిబిఐ, ఈడి ముసుగులో విపక్ష ఆరోపించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఏ ఒక్కరినైనా అరెస్టు చేశారా అని కోటాను కోట్ల డబ్బును గుత్తేదారులు, కార్పొరేట్ సంస్థల నుంచి నేతలపై దాడి చేస్తుందన్నారు. ఇది కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఈ దాడి జరుగుతుంది తప్ప అవినీతి వెలికి తీసేందుకు కాదని శ్రీకాంత్ -తీసుకున్న ప్రభుత్వం బిజెపి నేతలను మాత్రం విస్మరిస్తుందన్నారు. ఇప్పుడు నేతలను వదిలి విపక్ష ముఖ్యమంత్రులపై ఈడి, సిబిఐలను -వదిలిందని భవిష్యత్తులో ఏవిపక్ష నాయకున్ని బిజెపి ప్రభుత్వం బయట తిరగనివ్వబోదన్నారు. సిపిఐ (ఎంఎల్) మాస్లైన్ జిల్లా కార్యదర్శి -గోకినేపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నియంతను మించిన మోడీ తన దుశ్చర్యలతో నాల్గవ సారి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కేజీవాల్ను అరెస్టు చేయడం ద్వారా విపక్ష నేతలను భయపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కేజీవాల్ను తక్షణం విడుదల చేయకపోతే దేశ వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని వామపక్ష నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ నాయకులు పోటు కళావతి, సిహెచ్ సీతామహాలక్ష్మి, మేకల శ్రీనివాసరావు, దొండపాటి రమేష్, పగడాల మల్లేష్, తాటి నిర్మల, నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, శ్రావణ్, లక్ష్మణ్, సిపిఎం నాయకులు రమేష్, మీరా, ఆవుల వెంకటేశ్వర్లు, రామయ్య, మలీదు నాగేశ్వరరావు, సివై పుల్లయ్య, శిరోమణి, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం పుట్టినరోజు వేడుకలు



తరంగాలు న్యూస్

హైదరాబాద్ లో టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్,తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికై పుట్టినరోజు జరుపుకుంటున్న నగరిగారి ప్రీతం గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజినీకాంత్,ఎస్సి విభాగం నాయకులు.ఈకార్యక్రమంలో రజినీకాంత్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై పాటుపడుతున్నటువంటి నాయకుడు,అందరికీ ఆదర్శప్రాయుడు, అలుపెరుగని పోరాట యోధుడు,అందరి క్షేమం కోసమై అహర్నిశలు శ్రమించే ధీరశాలి,మన అందరి నాయకుడు నాయకుడు మన ప్రీతం గారు అన్నారు.మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని అందరికీ ఆదర్శప్రాయంగా నిలవాలని,ఆకాశమంత ఎత్తుకు ఎదగాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా డి సి సి పి అధ్యక్షులు భరత్ చెంద్రా రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు సురుగు రంగయ్య,నెల్లికుదురు ఎస్సి సెల్ అధ్యక్షుడు జెల్ల యాకన్న, కురవి మండలం యువజన నాయకులు కోర్ని అనిల్,కురవి మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు కామాండ్ల వీరన్న,మహబూబాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మిట్టగడుపుల యకూబ్, మహబూబాబాద్ మండల యూత్ ప్రెసిడెంట్ గిద్దల సురేష్,యూత్ నాయకులు పులి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా
# కళాకారులకు తగిన గుర్తింపు వచ్చేనా

తరంగాలు న్యూస్ తొర్రూర్.

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో మహబూబాబాద్ జిల్లా కళాకారుల సంఘం ఆధ్వర్యంలో కళాకారుల సంఘం అధ్యక్షుడు రావుల పాపయ్య అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో కళాకారుల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు రావుల పాపయ్య మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా కళాకారులకు తగిన గుర్తింపు వచ్చేనా అని... గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం కోసం కళాకారులు తమ వంతు కృషిగా గజ్జ కట్టి, దప్పు పట్టి పాటలు పాడుతూ... సాయుధ తెలంగాణ పోరాటంలో భాగంగా వారి ఆటపాటలతో తెలంగాణ ప్రజలను చైతన్య పరుస్తూ.... అణిగిపోతున్న జీవితాలను మేల్కొలుపుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకై విద్యార్థి దశ నుండి తెలంగాణ ఉద్యమానికి పాటలు పాడుతూ ఆటలాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన కళాకారులు ఈరోజు కు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తయినా గాని మా బతుకులు మారలేదు గత రాష్ట్ర ప్రభుత్వం టిఆర్ఎస్ కళాకారులను గుర్తించలేదు, కళాకారులను గుర్తించకపోవడంతో అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొన్నామని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా కళాకారులను గుర్తించి మాకు తగు న్యాయం చేయాలని కళాకారులు కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు మంగళపల్లి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి పసునూరి జంపయ్య, కోశాధికారి బొల్లికొండ సురేష్, ఈదురు రాము, భరత్, రామ్మూర్తి, రాము, సాగర్, సుధాకర్, జగదీష్, రవి, శ్రీకాంత్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.



తరంగాలు
Tharangalu Daily News Paper

## విద్యుత్ షాక్ తో ముంజలకుంట తండా కు చెందిన వ్యక్తి మృతి



పర్వతగిరి మార్చి 23 (తరంగాలు )

ఈరోజు పర్వతగిరి మండలం ముంజలకుంట తండా కు చెందిన రమావత్ వెంకన్న తండ్రి దస్రు వయసు 35 సంవత్సరములు ఇతని కొత్త ఇంటికి అవసర నిమిత్తం కరెంటు మోటార్ ని బిగించి వాటర్ లెవెల్ ఎక్కిస్తుండగా ప్రమాదవశాత్తు తనకు కరెంటు షాక్ తగిలి ఈరోజు అనగా 23. 3 .2024 మధ్యాహ్నం 02:00 గంటలకు షార్ట్ సర్కిల్ తో అక్కడికి అక్కడే చనిపోయినాడు. మృతుడి భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు ఎస్సై వెంకన్న కేసు నమోదు చేసుకొని పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం కు మృతదేహాన్ని తరలించారు.

## కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన టేకులపల్లి గ్రామస్తులు

**-ఆక్రమించిన ఆంజనేయస్వామి దేవాలయ భూమిని తిరిగి దేవాలయానికి అప్పగించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం : శ్రీ శ్రీ సర్కిల్ వద్ద 504 సర్వే నెంబర్ లో గల 3.10 ఎకరాల భూమి 1966 సంవత్సరం లో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం పేరున ఉండగా రాసి ఇవ్వడం జరిగింది, అట్టి భూమి మధ్యలో దళారులు అన్యాక్రాంతం చేశారు. అట్టి భూమిని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ప్రత్యేక చొరవతో సర్వే, రికార్డుల పరిశీలన చేయించి, తిరిగి ఆంజనేయ స్వామి పేరున ఉన్న భూమిని మరల దేవాలయానికి స్వాధీనం చేయడం జరిగింది. దీనికి కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, టేకులపల్లి గ్రామ రైతులు శనివారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా పొదిళ్ల పెద్ద పాపారావు, పొదిళ్ల నర్సింహారావు, దురిశెట్టి వెంకన్న, ధనియాకుల నాగేశ్వరరావు, పెద్ది నాగులు, చింతల ఉపేందర్, పొదిళ్ల బిక్షం తదితరులు పాల్గొన్నారు

## జిల్లా పిఆర్టియు అధ్యక్షున్ని పరామర్శించిన బలరాం నాయక్



తరంగాలు/మహబూబాబాద్/

మహబూబాబాద్ పట్టణంలో పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ, తండ్రి (సంకా సత్యనారాయణ) అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన పోరిక బాలరాంనాయక్, పి ఆర్ టి యు బాద్యులు వెంకటరెడ్డి, రాంజీనాయక్, హల్యానాయక్, శంకర్, బాలజీ శేఖర్ తదితరులు ఉన్నారు

## ఖమ్మం కాంగ్రెస్ పార్టీలో

### పార్లమెంట్ సీటు మీద వీడుతున్న చిక్కుముడి

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో



రెండు రోజులుగా జిల్లా అధ్యక్షులు,శాసనసభ్యుల, పిసిసి సభ్యులు అందరి అభిప్రాయాలు తెలుసుకొని చిక్కుముడిని విడదీయడానికి ఏ ఐ సి సి ఇంచార్జ్ జనరల్ దీపదాస్ మున్షీ ప్రయత్నం చేస్తున్నారు. ఖమ్మం,భద్రాద్రి జిల్లాల అధ్యక్షులు,నలుగురు శాసనసభ్యులు,దాదాపు అందరూ పి సీసి సభ్యులు ఒకే పేరును సూచించినట్లు సమాచారం తెలియనిది. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు సతీమణి నందిని విక్రమార్క పేరును గట్టిగా నాయకులు సూచిస్తున్నారు. వీరి అభిప్రాయం తో అధిష్టానానికి స్పష్టత వచ్చినట్లు వినికిడి కనబడుతుంది. మెజార్టీ కాంగ్రెస్ నాయకుల అభిప్రాయమే అధిష్టాన నిర్ణయం అని చెప్పిన ఏ ఐ సి సి కార్యదర్శి రోహిత్ చౌదరి అన్నట్లు తెలుస్తుంది. రెండు మూడు రోజుల్లో అధికారికంగా అభ్యర్థి ప్రకటన వెలువడునున్నట్లు తెలుస్తుంది.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**-పాత నేరస్తులు,రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి**

**-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీస్**





తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి :

రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల సంఘం సూచనల ప్రకారం బాధ్యతగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక వ్యక్తుల,రౌడీషీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలంతా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వారిలో భరోసా కల్పించే విధంగా పనిచేయాలని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా,క్రికెట్ బెట్టింగులు, జూదం,మట్కా అలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమ మద్యము,నగదు రవాణాను నిరోధించడంలో భాగంగా చెక్ పోస్ట్ లలో విధులు నిర్వర్తించే సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. సరైన ఆధారాలు లేకుండా ఎవరైనా పరిమితికి మించి నగదును రవాణా చేస్తూ పట్టుబడితే ఎన్నికల నియమావళి ప్రకారం కేసుల నమోదు చేయాలని తెలిపారు. ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు సైబర్ నేరగాళ్ళ ఖాతాలలో ఉన్న నగదును పుట్ ఆన్ హోల్డ్ లో ఉంచడమైనదని అన్నారు. అట్టి నగదును కోర్టు ద్వారా కొన్ని మార్గనిర్దేశాలతో భాదితులకు అందజేయడం జరిగితుందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్),వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# చట్టం దృష్టిలో ప్రతీ పౌరుడు సమానమే

**– కేసముద్రం ఘటనపై జిల్లా ఎస్పీ నిర్ణయం అభినందనీయం**

తరంగాలు/కేసముద్రం/

ప్రస్తుత సమాజంలో చట్టం దృష్టిలో అందరూ సమానమే అని కేసముద్రం ఘటనలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, తీసుకున్న నిర్ణయం అభినందనీయమని ఇలాంటి కఠినమైన నిర్ణయాలు అమలుచేయడం వల్ల పోలీస్ శాఖ పై సామాన్య ప్రజలకు భరోసా కల్పించే పరిణామం అని జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ అన్నారు. శనివారం కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం సమాజంలో ప్రతీ ఒక్కరూ గౌరవప్రదమైన జీవనం గడపడానికి మరియు భావవ్యక్తీకరణ హక్కులను కల్పించిందని వాటిని కాలరాసే హక్కు ఎంతటివారికయినా లేదు అని అన్నారు. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా పరిధిలో గల పోలీస్ స్టేషన్ల లో విధులు నిర్వహిస్తున్న అధికార యంత్రాంగాన్ని కూడా ప్రక్షాళన చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. గతంలో జిల్లాలో అన్యాయం జరిగిన సామాన్య ప్రజల పక్షాన విచారణ లు చేయకుండా రాజకీయనాయకుల కు వత్తాసు పలుకుతూ ధన దాహంతో అమాయక ప్రజలపై అన్యాయంగా కేసులు పెట్టి జైలుపాలు చేసిన సంఘటనలు ఎక్కువగానే ఉన్నాయని ఇలాంటి ఘటనలపై జిల్లా ఎస్పీ దృష్టిసారించాలని కోరుతూ అవినీతి పోలీసులపై చట్టానికి లోబడి చర్యలు తీసుకున్న జిల్లా పోలీసు అధికారులకు. పాత్రికేయ బృందాలకు జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆయన అన్నారు.



# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**-అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి**




తరంగాలు/కేసముద్రం/

చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, చట్టం దృష్టిలో అందరూ సమానమని, చట్టాన్ని ఉల్లంగిస్తే శిక్షలు తప్పవని, శనివారం కేసముద్రం మండలం తాల్లపూసపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతూ జిల్లా జడ్జి అన్నారు. మోటారు వాహనాల చట్టం గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరూ విధిగా డ్రైవింగ్ లైసెన్సు,ఇన్సూరెన్స్ తీసుకోవాలని, హెల్మెట్ తప్పకుండా ధరించాలని, అది మీకు మీపైన ఆధారపడిన మీ కుటుంబ సభ్యులకు రక్షణ కల్పిస్తుందని, ఆటోలో వెళ్లినప్పుడు డ్రైవర్ తో పాటు నలుగురు మాత్రమే ప్రయాణించాలని, అంతకంటే ఎక్కువ మంది ప్రయాణించకూడదని, అనుకోని ప్రమాదం సంభవిస్తే ఇన్సూరెన్స్ కవరేజ్ రాదని మీరు మీ కుటుంబ సభ్యుల వీధిన పడతారని తెలియజేశారు. పోక్సో చట్టం గురించి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఆడపిల్లలు మరియు ప్రత్యేకంగా స్త్రీల పైన అఘాయిత్యాలు ఎక్కువయ్యాయని తెలియని వారి పట్ల ఆడపిల్లలు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా జడ్జి తెలియజేశారు మెయింటెనెన్స్ చట్టం గురించి వివరిస్తూ ఈ రోజుల్లో చాలామంది కనిపెంచిన తల్లిదండ్రులను, కట్టుకున్న భార్యను, పిల్లలను నిర్లక్ష్యం చేస్తూ వారిని వదిలేస్తున్నారు అలాంటి బాధితులు ఎవరైనా ఉంటే 125 సిఆర్పిసి క్రింద భరణం కోరే హక్కు ఉంటుందని తెలియజేశారు. ఉచిత న్యాయ సహాయం గురించి జడ్జి వివరిస్తూ ఎవరైనా బాధితులు తమ తమ ఆర్థికలేమి కారణాల వలన న్యాయాన్ని పొందలేక పోయినట్లయితే, న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక స్తోమత లేని కారణంగా న్యాయాన్ని పొందలేకపోయినట్లయితే వారు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను ఆశ్రయించి ఉచిత న్యాయవాదిని నియమించుకుని న్యాయాన్ని పొందవచ్చు. అదేవిదంగా ప్రి లిటిగేషన్ కేసుల ద్వారా కూడా న్యాయాన్ని పొందే అవకాశం ఉంది. సదస్సు జరుగుతున్నటువంటి సందర్భంలో గ్రామ ప్రజలు తమ గ్రామములో వీధి కుక్కలు మరియు కోతుల బెడద ఎక్కువగా ఉందని వారినుండి గ్రామస్తులను కాపాడే విదంగా చర్య తీసుకోగలరని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి నాగేశ్వరరావు,కేసముద్రం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వంశీధర్,కానిస్టేబుల్స్ సత్యనారాయణ, కోర్టు కానిస్టేబుల్ నరేందర్ మొదలైన వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# తాటి బెల్లం ఐస్ క్రీమ్ టీ స్టాల్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల



తరంగాలు /ఖమ్మం టౌన్ :
ఖమ్మం నగరంలోని ఖానాపురం లో తాటి బెల్లం ఐస్ క్రీమ్,టీ స్టాల్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రారంబించారు. ఈ సందర్భంగా హెూటల్ నిర్వాహకులు మాట్లాడుతూ... కల్తీలేని ఆహారమే లక్ష్యంగా ఏర్పరచుకొని ఖమ్మం ప్రజలకి ఉన్నతమైన సేవలు అందిస్తూ శనివారం మన ఖమ్మంలో ప్రారంభమైన తాటి బెల్లం, కాఫీ, ఐస్ క్రీమ్స్, హల్వా మిల్లెట్ రెస్టారెంట్ ఖమ్మంలో ఎక్కడ లేనటువంటి విధంగా కల్తీ లేకుండా రాగి పాత్రలో వండుకుంటూ మంచి నార్మల్ టిఫిన్ అన్ని కూడా కల్తీ లేకుండా లభించును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓనర్ ఉపేందర్, శ్రీ వెంకటేశ్వర గార్డెన్స్ ఎస్టేట్ ,ఖమ్మం కాంగ్రెస్ నాయకులు, నిర్వాహకులు పొట్ట చంద్రశేఖర రావు, యుఎఫ్ఓ వారు హెూటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆలిండియా బాడ్మింటన్ పోటీల్లో కాంస్య పతకం సాధించిన ఏసిపి జితేందర్ రెడ్డి




తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
ఆలిండియా బాడ్మింటన్ పోటీల్లో కాంస్య పతకం సాధించిన ఏసిపి జితేందర్ రెడ్డి ని వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు.ఈ నెల 17 తేది నుండి 22వ తేది వరకు హైదరాబాద్లోని పుల్లెల గొపిచంద్ అకాడమీలో నిర్వహించిన 16వ ఆలిండియా పోలీస్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్లో ఏసిపి యం.జితేందర్ రెడ్డి కాంస్య పతకాన్ని సాధించాడు. వరంగల్ పోలీస్ కమిషనరేట్లో స్పెషల్ బ్రాంచ్ ఏసిపిగా విధులు నిర్వహిస్తున్న జితేందర్ రెడ్డి ఈ జాతీయ స్థాయి బాడ్మింటన్ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగం తరుపున పాల్గోని 55 సంవత్సరాల విభాగంలో బాడ్మింటన్ డబుల్స్ పోటీలో అడిషినల్ ఎస్పీ వెంకట్రావ్తో కలిసి ఆడి కాంస్య పతకాన్ని సాధించాడు. ఏసిపి జితేందర్ గతంలోను జాతీయ స్థాయిలో నిర్వహించిన పోలీస్ బాడ్మింటన్ ఛాంపియన్ షిఫ్లో గోల్డ్ మెడల్ సాధించడంతో పాటు పలు అంతర్జాతీయ బాడ్మింటన్ పోటీల్లో పతకాలను సాధించాడు.ఈ సందర్బంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఏసిపి జితేందర్ను పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఏసిపి జితేందర్ రెడ్డి పోలీస్ క్రీడాకారులకు స్పూర్తిగా నిలుస్తున్నారని తెలియజేసారు.

# బిజెపిని ఓడిస్తేనే ప్రజాస్వామ్యం బ్రతుకుతుంది

-సిపిఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరంకుశ విధానాల మూలంగా దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే బిజెపి ఓడించాలని సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు.శనివారం రోజు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలియజేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి మాట్లాడుతూ.... కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ రాజ్యాంగబద్ధంగా స్వచ్ఛందంగా పనిచేసే సంస్థలైన ఈ డి, ఐ టి,సి బి ఐ లను తమ జేబు సంస్థలుగా బిజెపి ప్రభుత్వం వాడుకుంటుందని ఆయన విమర్శించారు.బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో చట్ట ఉల్లంఘనలు జరుగుతున్నా పట్టించుకోకుండా బిజెపి యేతర రాష్ట్రాల్లో మాత్రం కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష పార్టీల నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తున్నదని ఆయన ఎద్దేవా చేశారు. ఇందులో భాగంగా లిక్కర్ స్కాం లో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్,తెలంగాణ ఎమ్మెల్సీ కవితలను సంవత్సరానికి పైగా సంబంధం ఉందని చెప్తూ తీరా ఎన్నికల సమయంలో అరెస్టులు చేయడం విడ్డూరమన్నారు.మరోవైపు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన బ్యాంకు అకౌంట్లను ఫ్రిజ్ చేసి ఎన్నికల్లో దెబ్బతీయాలని బిజెపి చూస్తుందని తద్వారా



ఇండియా కూటమిని దెబ్బతీసి రాజకీయ లబ్ధి పొందాలని బిజెపి చేస్తున్న కుటిల రాజకీయమని ఆయన మండిపడ్డారు.ఇలాంటి నిరంకుశ విధానాలను ప్రజలు అర్థం చేసుకొని తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.ఎలక్ట్రోరల్ బాండ్స్ పేరుతో బడా కాంట్రాక్టర్ల దగ్గర వారికి మేలు చేసి బిజెపికి 6500 కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడిందని ఆయన అన్నారు.ఇది లిక్కర్ స్కాం తో సంబంధం ఉన్న అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డి ఈడి అరెస్టు చేసింది. అరెస్ట్ అయిన ఐదు రోజులలో 40 కోట్లు ఎలక్ట్రాన్ బండ్లు రూపంలో బిజెపి తీసుకున్నట్లు ఎస్బిఐ వెల్లడించింది తద్వారా బెల్ వచ్చింది తర్వాత అప్రూవల్ గా మారి కేజ్రీవాల్ కవిత అరెస్టులకు బిజెపి ప్రోత్సాహం వల్లనే జరిగిందని ఆయన మండిపడ్డారు.ఈ రకంగా అవినీతికి బిజెపి పాల్పడిందని ఆయన విమర్శించారు.దొంగే దొంగ అన్నట్టు అవినీతి మరకలతో నడుస్తున్న బిజెపి ఇండియా కూటమిని బలహీనం చేసేందుకు కుట్రలు చేస్తుందని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలందరూ ఆలోచించి బిజెపిని చిత్తు చిత్తుగా ఓడించాలని చక్రపాణి ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చుక్కయ్య,జిల్లా కమిటీ సభ్యులు రాగుల రమేష్,వాంకుడోత్ వీరన్న,గొడుగు వెంకట్,దోగ్గెల తిరుపతి,కాడబోయిన లింగయ్య,ధరావత్ భాను నాయక్,రాజు,వి రాజు,ఓ సాంబయ్య,ఎం కుమారస్వామి,నాగరాజు,విజేందర్,రమా,ఉమా తదితరులు పాల్గొన్నారు.

# వినూత్నంగా అభివృద్ధి అడుగులో అభిమానులు



తరంగాలు /భూపాలపల్లి ప్రతినిధి
అభిమానం అంటే ఫోటోలు తీసుకోవడం,టాటూలు వేసుకోవడం,సెల్ఫీలు దిగడం ప్రస్తుత సమాజంలో మనమంతా చూస్తూనే ఉన్నాం... కానీ భూపాలపల్లి నియోజకవర్గంలో చల్లగరిగ గ్రామంలో ఉన్నటువంటి కొంతమంది యువకులు తమ నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మీద అభిమానంతో ఒక సైన్యంగా ఏర్పడి తమ అభిమానాన్ని వినూత్నంగా తెలియజేశారు.చల్లగరిగ గ్రామంలో ఇటీవల మరణించిన బొంకూరి అయిలయ్య కుటుంబమును నూతనముగా ఏర్పాటైనటువంటి గండ్ర సత్తన్న సైన్యం చల్లగరిగ కమిటి సభ్యులు 17 మంది బొంకూరి అయిలయ్య కుమారుడు బొంకూరి రమేష్,వారి కుటుంబ సభ్యులందరినీ కలిసి పరామర్శించి వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. అనంతరం 5016 రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది.పరిపాలనలో తనకంటూ ఒక మార్కుని సెట్ చేయాలని అభివృద్ధివైపు అడుగులు వేస్తున్న ఎమ్మెల్యే అడుగుజాడల్లో వారంతా నడుస్తారని గ్రామంలో మున్ముందు ఇలాంటి కార్యక్రమాలు చేపడతారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సత్తన్న సైన్యం చల్లగరిగ కమిటి సభ్యులు అల్లె నాగరాజు,నంబుల రంజిత్, దూదిపాల వాసుదేవ రెడ్డి, దూదిపాల లక్ష్మణ్ రెడ్డి,సిరిపెల్లి నరేష్,మామిడి అనిల్,మేకల రమేష్,సంగ రమేష్,గువ్వ శ్రీకాంత్,దూడపాక శ్రీనివాస్, దూదిపాల మహేందర్ రెడ్డి,తొన్గర్ విక్రమ్ సింగ్,కట్ల మహేష్,బాలగోని నాగార్జున,గొల్లపెల్లి కిరణ్ పాల్గొన్నారు.

# 34వ డివిజన్ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన కన్నోజు వంశీ లావణ్య



తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:
34 వ డివిజన్ మహిళా నాయకురాలు కన్నోజు వంశీ లావణ్య 34 వ డివిజన్ లోని సమస్యలను తెలుసుకొని జిల్లా మంత్రి కొండా సురేఖను హైదరాబాదు లోని స్వగృహంలో కలుసుకొని సమస్యలను వివరించారు 34 వ డివిజన్ మహిళా నాయకురాలు కన్నోజు వంశీ లావణ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం డివిజన్లోని సమస్యలను ఎప్పుడూ కూడా పట్టించుకున్న దాఖలాలు లేవు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు సంబంధించిన ప్రతి ఒక సమస్య త్వరితగతిలోనే పరిష్కరించి తగు నిర్ణయాలు తీసుకుంటున్న సందర్భం డివిజన్లోని కొన్ని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా చాలా సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్యలను ఎలక్షన్ కోడ్ ఉన్నందున ఎంపీ ఎలక్షన్ తర్వాత కోడ్ తదనంతరం సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.

# హైదరాబాద్ రైతు భవనంనకు లక్ష రూపాయలు విరాళం

తరంగాలు/కేసముద్రం/
ఎన్ఆర్ఐ లు మారుతినేని మమత- సమతల వారి తల్లి జ్ఞాపకార్థం మార్తినేని శ్రీలత కేసముద్రం స్టేషన్ మండల కేంద్రానికి చెందిన మారుతి నేని పాపారావు -క్రీ" శే"శ్రీలత వారి కుమార్తెలు మారుతినేని మమత -సమతలు వారి తల్లి మారుతినేని శ్రీలత జ్ఞాపకార్థం హైదరాబాదులో నిర్మించబోయే రైతు భవనంనకు లక్ష రూపాయల చెక్కును తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావుకు అందజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మహబూబాద్ జిల్లా అధ్యక్షులు గుణగంటి రాజన్న ,ప్రధాన కార్యదర్శి శెట్టి వెంకన్న, ఉపాధ్యక్షులు బొబ్బల యాకుబ్ రెడ్డి మారుతినేని పాపారావు ,గుడిపాటి రాజారావు వెంకట్రెడ్డి రమేష్ సోమిరెడ్డి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి జాతర ప్రారంభం

- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి...



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:
వేములపల్లి మండలం అమనగల్లు గ్రామంలో శ్రీ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వారి జాతర ప్రారంభోత్సవం వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బిఎల్ఆర్ హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలు, కోలాట ప్రదర్శనలు ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వారి ఆశీస్సులు మీ అందరికీ ఉండాలని కోరుకుంటూ నాలుగు రోజులు సాగే ఈ జాతరను గ్రామస్థులు, భక్తులు అందరూ కలిసి కట్టుగా, ఆహ్లాదకరంగా నిర్వహించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా సబ్ రిజిస్ట్రార్ ఇంచార్జ్ గా దామల్ల సుజాత

తరంగాలు/ మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా సబ్ రిజిస్ట్రార్ ఇంచార్జ్ గా దామల్ల సుజాత నియమించారు. ఈ మేరకు ఉన్నతాధికారులు ఉత్తర్వులు చేశారు. కాగా ఇప్పటి వరకు ఇక్కడ సబ్ రిజిస్ట్రార్ గా పని చేసిన తాస్లిమ మహమ్మద్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సబ్ రిజిస్ట్రార్ ఇంచార్జ్ గా సుజాత విధుల్లలో కీ రానున్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 4 ఇసుక ట్రాక్టర్ లు పట్టివేత

**- ఎస్ఐ .సతీష్**



తరంగాలు-నరసింహుల పేట

నరసింహుల పేట మండలంలోని ఆకేరు వాగు నుండి ఇసుక రవాణా చేస్తున్న 4 ఇసుక ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేశారు.అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సతీష్ అన్నారు


# పార్టీ కోసం కష్టపడ్డ ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా

**-రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయండి.....**
**-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

తరంగాలు /సంగెం

మండలంలోని గ్రామాలతో పాటు 17వ డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ,బూత్ స్థాయి నాయకులతో ఊకల్ వద్దగల ఎస్ ఎస్ గార్డెన్స్ లో శనివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పోలింగ్ బూత్ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై పోలింగ్ బూత్ ల వారిగా సమీక్షించారు. అనంతరం వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన అసెంబ్లీ ఎన్నికలలో తన గెలుపు కోసం అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి పట్టుదలతో కసితో పని చేసిన కార్యకర్తలను, నాయకులను అభినందించారు.ఇదే పట్టుదల కసితో రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

గత 10సంవత్సరాలు బీఆర్ఎస్ దుర్మార్గపు పాలన చేసిందని అభివృద్ధి పేరిట అందినంతా దోచుకుని వేల కోట్లు కేసిఆర్ కుటుంబం సంపాదించారని, బీ ఆర్ ఎస్ పాలనలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని కార్యకర్తలపై దాడులు చేసిన భయపెట్టిన కేసులు పెట్టిన భయపడకుండా గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి ఎంతో కష్టపడ్డారని వారి సేవలను మర్చిపోనని అన్నారు. కార్యకర్తల కష్టంకు తోడు బీ ఆర్ ఎస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత పెరగడం రాష్ట్రంలో మార్పు కోరుకోవడంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఎన్నికల తర్వాత ప్రజలు బీ ఆర్ ఎస్ ను బొందపెడుతారని బీజేపీని తరిమి కొడతారని ప్రజల ఆశీస్సులతో కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే రాబోతుందని వరంగల్ పార్లమెంటు స్థానాన్ని గెలిపించుకుంటే మరిన్ని నిధులతో అభివృద్ధి



చేసుకోవచ్చని ఎమ్మెల్యే అన్నారు. మీరు పార్టీకి అండగా ఉండండి నేను మీకు తోడుగా ఉంటానని కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరి రుణం తీర్చుకుంటానని లీడర్ కంటే క్యాడర్ కు ప్రాధాన్యతను ఇస్తానని బ్లాక్ మెయిల్ రాజకీయాలను సహించనని గ్రూపులు కట్టవద్దని క్రమశిక్షణతో ముందుకు పోవాలని వ్యక్తిగత విభేదాలకు తావు లేకుండా పార్టీ లైన్ లోనే



ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. మీ గ్రామ బూతులో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ఓట్లే మీ పని విధానం తెలుస్తుందని గత అసెంబ్లీ ఎన్నికల్లో తక్కువ ఓట్లు వచ్చిన గ్రామాలపై మండల నాయకత్వం ప్రత్యేక దృష్టి పెట్టి సమీక్షించాలని వచ్చే పార్లమెంటు ఎన్నికలు అయ్యేవరకు మండల నాయకత్వం గ్రామాల్లోనే ఉండి కార్యకర్తలకు చైతన్యం చేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, మడత కేశవులు, మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు గుండేటి రాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆగపాటి రాజు, యూత్ నాయకులు శ్రీకర్, మండల నాయకులు జనగాం రమేష్,పులి సాంబయ్య, పసునూరి భాస్కర్, మెట్టుపలి ఏలియ,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు అచ్చ నాగరాజు,జిల్లా నాయకులు మాందాటి లక్ష్మారెడ్డి, కడిదెల కట్టాస్వామి,రాజు, బి సి సెల్ మండల అధ్యక్షులు గోపతి రవి, అనిల్, దుద్దె రాజు, నాయకులు కొంగరి భాస్కర్ రావు, కందిమళ్ల శ్రీకాంత్, మాజీ ఎంపిపి బొమ్మల కట్టయ్య,17వ డివిజన్ అధ్యక్షులు పసునూరి సాల్మన్,మాజీ సర్పంచ్ లు రవి, ప్రభాకర్, ఎంపిటిసిలు సంపత్ రెడ్డి, రజిత రాజు, మాజీ ఉప సర్పంచ్ లు రాధిక,సదిరం సారంగం నాయకులు సదిరం చంద్రమౌళి, సదిరం రామారావు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా టెట్ నిర్వహించాలి

**-అచ్చ సుదర్శన్, అధ్యక్షులు పిఆర్టియు నడికూడ**

తరంగాలు /నడికూడ:



రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ప్రకటించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) కాకుండా ఉపాధ్యాయుల కోసం ప్రత్యేకంగా టెట్ నిర్వహించాలని పిఆర్టియు నడికూడ మండల శాఖ అధ్యక్షుడు అచ్చ సుదర్శన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం నిర్ణయించడం శుభసూచకమని ఈ డీఎస్సీ పరీక్షకు ముందే టెట్ నిర్వహించాలని నిర్ణయించి షెడ్యూల్ను ప్రకటించింది. ఈ టెట్ నిర్వహణపై ఉపాధ్యాయుల్లో అసంతృప్తి ఉన్నదన్నారు. 2010 తర్వాత ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు ఖచ్చితంగా టెట్ పాసై ఉండాలని నిబంధన తీసుకొచ్చిన విషయం తెలిసిందే. టెట్ సర్టిఫికెట్ ఉంటేనే వారికి పదోన్నతులు కల్పించనున్నారని రాష్ట్రంలో చాలామంది ఉపాధ్యాయులకు టెట్ సర్టిఫికెట్ లేదని, దాంతో వారికి పదోన్నతులు నిలిపివేశారని ఇలాంటి ఉపాధ్యాయుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా టెట్ నిర్వహించి అందులో ఉత్తీర్ణులు పొందిన ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ తీసుకొచ్చినటువంటి ఈ టెట్ నిబంధనలను ఉపాధ్యాయుల కోసం నిబంధనలు సడలించేలా లేదా ప్రత్యేకంగా టెట్ నిర్వహించే విధంగా, లేదా 2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ తో సంబంధం లేకుండా ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అచ్చ సుదర్శన్ అన్నారు.

# పదేళ్లు పాలించినా అభ్యర్థులు కరువు

**-బిఆర్ఎస్ తీరుపై రఘునందన్ విమర్శలు**



తరంగాలు-సిద్దిపేట,

పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్కు స్థానిక అభ్యర్థి దొరకకపోవడం బాధాకరమని బీజేపీ మెదక్ పార్లమెంటరీ అభ్యర్థి రఘునందన్ రావు వ్యాఖ్యలు చేశారు. శనివారం జిల్లాలోని మర్కుక్ మండల కేంద్రంలో రంగనాయక స్వామి ఆలయంలో రఘునందన్ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆపై బీజేపీ బూత్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్, హరీశ్రావులకు తెలంగాణలో మెదక్ పార్లమెంటు అభ్యర్థికి పోటీ చేయడానికి ఒక్కరు కూడా దొరకలేదా అని ప్రశ్నించారు. డబ్బులు తీసుకుని సీట్లు అమ్ముకుంటారా అని నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీ ఎవరి కోసం పనిచేస్తుంది అని.. తెలంగాణ ప్రజలు ఒక్కసారి ఆలోచించాలన్నారు. తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టిన బుద్ధి రాలేదు ఇంకా వందల కోట్లు తీసుకొని సీట్లు అమ్ముకుంటున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిగ్గుతో రంగనాయక సాగర్లో దూకి చావండి అంటూ విరుచుకుపడ్డారు. 'తెలంగాణ సమాజం మిమ్మల్ని ద్వేషిస్తుంది. మీరన్న.. మీ కుటుంబం అన్న ద్వేషిస్తుంది.. సమాజం ద్వేషం పగగా మారక ముందే బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుద్ధి తెచ్చుకోవాలి' అంటూ హితవుపలికారు. తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి.. ఇంతకు ముందే కరీంనగర్ జిల్లా వ్యక్తిని తెచ్చుకొని మెదక్ జిల్లాను నాశనం చేశారు. ఇప్పుడు ఇంకొక కరీంనగరోడు వస్తుండు నాశనం చేయడానికి. పక్క జిల్లాల పెత్తనం మనకు వద్దు. 610 జీవోఅమలు జరగాలంటే పక్క జిల్లాల పెత్తనం మెదక్ జిల్లాపై వద్దు. పైసల కోసం సీట్లు అమ్ముకుంటున్న బీఆర్ఎస్ పార్టీని పార్లమెంట్ ఎలక్షన్లో ప్రజలు బొంద పెట్టాలని అంటూ రఘునందన్ రావు పిలుపునిచ్చారు.

# సికింద్రాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థిగా పద్మారావు

**-మాజీ డిప్యూటి స్పీక్ పేరును ఖరారు చేసిన కెసిఆర్**
**-ఇంకా తేలని భువనగిరి, నల్లగొండ, హైదరాబాద్**



తరంగాలు-హైదరాబాద్,

: సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానానికి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఖరారు చేసింది. పార్టీ సీనియర్ నేత పద్మారావు గౌడ్ను బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎంపి అభ్యర్థిగా ఎంపిక చేశారు. లోక్సభ ఎన్నికల నేపథ్యంలో శనివారం ఆయన పార్లమెంట్ నియోజకవర్గ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయం మేరకు సికింద్రాబాద్ అభ్యర్థిగా పద్మారావు పేరును ఖరారు చేశారు. ఇప్పటి వరకు 14 స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించింది. భువనగిరి, నల్గొండ, హైదరాబాద్ పార్లమెంట్ స్థానాలకు ఇంకా అభ్యర్థులను ప్రకటించాల్సి ఉన్నది. మొన్నటి ఎన్నికల్లో పద్మారావు గౌడ్ ఎమ్మెల్యేగా గెలిచారు. గతంలో డిప్యూటి స్పీకర్గా కూడ ఆపనిచేశారు. వివాద రహితుడిగా పేరుంది. తలసాని కుటుంబం నుంచి ఎవరు కూడా ముందుకు రాకపోవడంతో పద్మారావును ఎంపిక చేయాల్సి వచ్చింది. ఇకపోతే ఇప్పటికే నాగర్కర్నూల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్కుమార్, మెదక్ నుంచి వెంకట్రామిరెడ్డి, మహబూబ్నగర్ నుంచి మన్నె శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ నుంచి వినోద్ కుమార్, పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్, జహీరాబాద్ నుంచి గాలి అనిల్ కుమార్, ఖమ్మం నుంచి నామా నాగేశ్వర్ రావు, చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత, మల్కాజ్గిరి నుంచి రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ నుంచి ఆత్రం సక్కు, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్, వరంగల్ నుంచి కడియం కావ్య పోటీ చేయనున్నారు. పలువురు ఎంపిలు ఇప్పటికే పార్టీలు మారారు. దీంతో బిఆర్ఎస్ నుంచి పోటీ చేయడానికి ఎవరు కూడా ముందుకు రాలేదు.

# టెట్ ఫీజుల పెంపు సరికాదు

**-సిఎం రేవంత్కు లేఖ రాసిన బాల్క సుమన్**



తరంగాలు-హైదరాబాద్,

: టెట్ ఫీజు పెంపు సరికాదని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. ఈ మేరకు శనివారం సీఎం రేవంత్రెడ్డికి సుమన్ లేఖ రాశారు. టెట్ -2024 పరీక్ష ఫీజులను విద్యాశాఖ భారీగా పెంచిందని.. గత ప్రభుత్వంలో ఒక పేపర్ రాస్తే రూ.200ల ఫీజు, రెండోసారి రాసిన వారికి రూ.300 ఫీజు మాత్రమే వసూలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే, త్వరలో జరగబోయే టెట్ పరీక్ష ఫీజు పేపర్కు రూ.1,000.. రెండు పేపర్లకు రూ.2వేలకు పెంచడం సరికాదన్నారు. పెంచిన ఫీజులతో నిరుపేద, మధ్యతరగతి అభ్యర్థులపై చాలా భారం పడుతుందన్నారు. కేవలం 11 జిల్లా కేంద్రాల్లోనే టెట్ పరీక్ష ఉంటుందని ప్రకటించారు. దాంతో మిగతా జిల్లాల అభ్యర్థులు ఇబ్బంది పడతారన్నారు. దూరభారంతో పాటు ఆర్థికంగా భారపడుతుందన్నారు. మొత్తం 33జిల్లా కేంద్రాల్లోనూ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగలరని డిమాండ్ చేశారు. 7లక్షల మంది నిరుద్యోగుల సమస్యను అర్థం చేసుకొని పెంచిన ఫీజులను తగ్గించాలని విజ్ఞప్తి చేశారు.

# స్థాయిని దిగజార్చుకుంటున్న రేవంత్

**-కాంగ్రెస్ నేత విహెచ్ సంచలన వ్యాఖ్యలు**



తరంగాలు-హైదరాబాద్,

: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ సీనియర్ నేత వీ హనుమంతరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి తనకు అపాయింట్మెంట్ ఇవ్వట్లేదని వీహెచ్ ఆరోపించారు. రేవంత్ కొంత మంది నాయకుల వద్దకు వెళ్లి.. తన స్థాయిని దిగజార్చుకుంటున్నారని పేర్కొన్నారు.రేవంత్తో చాలా విషయాలు మాట్లాడాలి. అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వడం లేదు. తక్కువ టైమ్లో సీఎం అయింది రేవంత్ రెడ్డి ఒక్కరే. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించింది కూడా ఆయనే అని స్పష్టం చేశారు. కానీ తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాలను చూసి కాంగ్రెస్ కార్యకర్తలు బాధపడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ క్యాడర్కు న్యాయం చేయకుండా.. పార్టీలు మారి వస్తున్నవారికి రేవంత్ ప్రాధాన్యత ఇస్తున్నారు. రేవంత్ రెడ్డి ఒక్క సైడ్ వినకుండా రెండు సైడ్స్ వినాలని కోరుతున్నా. పార్టీ కార్యకర్తలలకు అన్యాయనీ చేయకండి. తాను రేవంత్ రెడ్డికి వ్యతిరేకం కాదు ఎవ్వరికి అన్యాయం జరగొద్దనేది తన ఆవేదన అని వీ హనుమంతరావు స్పష్టం చేశారు.

# కాజీపేట పట్టణంలో మొదలైన హెూలీ పండుగ

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

హన్మకొండ జిల్లా కాజీపేట మండలంలోని జూబ్లీ మార్కెట్ బడి మస్జిద్ సమీపంలో ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం ముందు హెూలీ సంబరాలు మొదలయ్యాయి.ఈ హెూలీ పండుగను ఆలయ ప్రధాన అర్చకులు జాగల్లపుడి శ్రీనివాస శర్మ (హెూలిక) కామ దహనం చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాస శర్మ మాట్లాడుతూ హెూలీ అనేది రంగుల పండుగ,హిందువుల వసంత కాలంలో వచ్చే ఈ పండుగను భారతదేశంలోనే కాకుండా,నేపాల్,బంగ్లాదేశ్,ప్రవాస భారతీయులు కూడా జరుపుకుంటారు.భారతదేశంలోని పశ్చిమ బెంగాల్,బంగ్లాదేశ్‌లలో దీన్ని దోల్‌యాత్రా (దోల్ జాత్రా ) లేదా బసంత-ఉత్సబ్ ("వసంతోత్సవ పండుగ") అని అంటారు. హెూలీ పండుగను బ్రాజ్ ప్రాంతంలో భగవంతుడైన కృష్ణునికి సంబంధిత ప్రదేశాలైన మథుర, బృందావనం, నందగావ్, బర్సానాలలో ఘనంగా జరుపుకుంటారు. హెూలీ పండుగ సందర్భంగా ఈ ప్రదేశాలు 16 రోజులు పాటు పర్యాటక కేంద్రాలుగా సందర్శకులతో చాలా రద్దీగా ఉంటాయి. గోపికలతో హెూలీ ఆడుతున్న శ్రీకృష్ణుడు ఉత్సవాలు హెూలికా దహనం తర్వాత రాత్రి, కామ దహనం చేస్తారు. హెూలీ రోజు రంగులు చల్లడం, ఆడుకోవడం, నృత్యం,పిండి వంటకాలు చేసుకోవడం లాంటివి ఉంటాయి.

**ఆవృత్తి వార్షికం**

దుల్‌హేతి, ధులండి, ధులెండి అని కూడా పిలిచే ముఖ్యమైన రోజు హెూలీ ఉత్సవ, ప్రజలు రంగుల పొడిని, రంగు నీళ్ళను ఒకరిపై ఒకరు జల్లుకుంటూ ఘనంగా జరుపుకుంటారు. ముందు రోజున హిరణ్యకశ్యపుని చెల్లెలైన హెూలిక అనే రాక్షసి బొమ్మకు నిప్పంటిస్తారు. దీనిని హెూలిక దహన్ (హెూలికను కాల్చడం) లేదా చోటీ హెూలీ (చిన్న హెూలీ) అని అంటారు. హిరణ్యకశిపుని చెల్లెలైన హెూలిక అనే రాక్షసి ప్రహ్లాదుడిని మంటలలో వేసినప్పుడు దైవలీలతో తప్పించుకుంటాడు అందుకే భోగి మంటలు అంటిస్తారు. హెూలిక ఈ మంటలలో దహనమయ్యింది. కానీ, విష్ణువుకు పరమ భక్తుడైన ప్రహ్లాదుడు, అతని అపార భక్తితో ఎటువంటి గాయాలు లేకుండా తప్పించుకుంటాడు. ఆంధ్ర ప్రదేశ్లో హెూలిక దహన్‌ను కామ దహనం అని అంటారు. ఇది సాధారణంగా శీతాకాలం చివర్లో ఫిబ్రవరి లేదా మార్చి నెలల తదుపరి వారాల్లో వచ్చే చివరి ఫాల్గుణమాసము (ఫిబ్రవరి/మార్చి) (ఫాల్గుణ పూర్ణిమ), పౌర్ణమి రోజున జరుపుకుంటారు. కొన్ని రోజుల తరువాత, ఫాల్గుణ బహుళ పంచమి (పౌర్ణమికి ఐదవ రోజు) న పండుగ ముగింపున సూచిస్తూ రంగులతో రంగ పంచమి ఉత్సవాన్ని జరుపుకుంటారు.

**ప్రాముఖ్యత**

వైష్ణవములో, రాక్షసులకు రాజైన హిరణ్యకశ్యపుడు, చాలా కాలం తపస్సు చేసి, తనను చంపడం ఇతరులకు దాదాపుగా అసాధ్యమయ్యేలా బ్రహ్మచే వరం పొందాడు. ఇతడిని "పగ లు లేదా రాత్రి సమయంలో, ఇంటి లోపల లేదా బయట, భూమిపైన లేదా ఆకాశంలో, మనుషుల వలన, జంతువుల వలన, అస్త్రములు, శస్త్రములచే చావు లేకుండా వరాన్ని పొందాడు. దానితో అతడికి దురహంకారం పెరిగి, స్వర్గం , భూమిపై దాడి చేశాడు. ప్రజలు దేవుళ్ళని ఆరాధించడం మాని, తనను మాత్రమే పూజించాలని ఆజ్ఞాపించగా.. దీనికి విరుద్ధంగా, హిరణ్యకశ్యపుడి సొంత పుత్రుడైన ప్రహ్లాదుడు, భగవంతుడైన విష్ణువుకు భక్తుడు. హిరణ్యకశ్యపుడు పలు మార్లు బెదిరించినప్పటికి, ప్రహ్లాదుడు భగవంతుడైన విష్ణువుని ప్రార్థించేవాడు. ఇతడి నోటిలో విషం పోస్తే, అది అమృతంగా మారింది. ఏనుగులచే తొక్కించమని ఆదేశించినా అతనికి ఎటువంటి హాని జరగలేదు. ఆకలితో ఉన్న విష సర్పాలున్న గదిలో ఉంచినప్పటికీ జీవించ గలిగాడు. హిరణ్యకశ్యపుడు తన కొడుకును చంపాలని చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. చివరిగా, ప్రహ్లాదుడిని హిరణ్యకశ్యపుడి యొక్క సోదరి అయిన హెూలిక ఒడిలో చితిలో కూర్చోవాలని ఆజ్ఞాపించాడు, ఎందుకంటే మంటల నుండి రక్షించే శాలువాను ఆమె ధరించడం వలన ఆమెకి ఎలాంటి హాని జరగదు. ప్రహ్లాదుడు తన తండ్రి ఆదేశాలను వెంటనే అంగీకరించి, తనను రక్షించమని విష్ణువును వేడుకుంటాడు. మంటలు మొదలైనప్పుడు అందరూ చూస్తుండగానే హెూలిక శాలువా ఎగిరి పోవడం వలన ఆమె దహనం అవుతుంది. ఆ శాలువా ప్రహ్లాదుడిని కప్పడం వలన అతడికి ఎటువంటి హాని జరగదు. హెూలిక మంటల్లో కాలిపోవటం వల్ల మనం హెూలీను జరుపుకుంటున్నాము.

**రాధ , గోపికల హెూలి.**

తరువాత భగవంతుడైన విష్ణువు నరసింహ అవతారంలో (సగం మనిషి , సగం సింహం) వచ్చి హిరణ్యకశ్యపుడిని సంధ్యా సమయంలో (పగలు లేదా రాత్రి కాని) అతని ఇంటి గడప మెట్లపై (లోపల లేదా ఇంటి బయట కాదు) తన యొక్క ఒడిలో కూర్చోబెట్టుకొని (ఆకాశంలో లేదా భూమి పైన కాదు) , తన యొక్క పంజాతో చీల్చి చెండాడినాడు (అస్త్రాలు లేదా శస్త్రాలచే కాకుండా).



ఈ పండుగను భగవంతుడైన కృష్ణుడి పెరిగిన ప్రాంతాలైన మథుర , బృందావనంలలో 16 రోజులపాటు ఘనంగా జరుపుకొంటారు (ప్రతి సంవత్సరం రంగపంచమి రోజున భగవంతుడైన కృష్ణుడికి రాధపై ఉన్న ప్రేమను కొనియాడతారు). భగవంతుడైన కృష్ణుడు గోపికలతో తన చేష్టల ద్వారా ఈ పండుగ ప్రసిద్ధికెక్కేలా చేశాడని నమ్ముతారు. కృష్ణుడు తన తల్లితో అతని యొక్క నల్లని శరీర రంగు , రాధ యొక్క శరీర రంగు మధ్య వ్యత్యాసం గురించి ఫిర్యాదు చేశాడని నమ్ముతారు. కృష్ణుడి తల్లి రాధ యొక్క ముఖానికి రంగు పూయాలని నిర్ణయించుకుంది. అధికారికంగా ఈ ఉత్సవాలు వసంతఋతువులో అంటే ప్రేమ వికసించే మాసంలో జరుపుకుంటారు. హెూలీ పుట్టుక వివరాల గురించి వేరొక కథ ఉంది. ఈ కథ ప్రేమ దేవుడైన కామదేవుడు గురించి తెలుపుతుంది. పార్వతి శివుణ్ణి పెళ్లి చేసుకోవడానికి సహాయంగా శివుని తపస్సును భంగ పరచడానికి అతనిపై పూల బాణం వదిలిన కామదేవుని శరీరాన్ని శివుడు నాశనం చేసాడు. తరువాత శివుడు, తన త్రినేత్రాన్ని తెరిచి, కామదేవుని శరీరాన్ని బూడిద చేశాడు. కామదేవుని యొక్క భార్య రతి కోరిక మేరకు శివుడు కామదేవుడిని మరలా బ్రతికిస్తాడు కానీ భౌతిక కామం కంటే నిజమైన ఉద్రేక పూరిత ప్రేమ ఆధ్యాత్మికతను తెలియజేసే మానసిక ప్రతిరూపంగా మాత్రమే బ్రతికిస్తాడు. ఈ సంఘటన వలన హెూలీ రోజున భోగి మంటలు వేసి ఘనంగా జరుపుకొంటారు. హెూలీ విశ్వ వ్యాప్తంగా ప్రకాశించే పండుగ. ఈ పండుగ రోజున, తేజం యొక్క వివిధ తరంగాలు విశ్వవ్యాప్తంగా పయనిస్తాయి, అక్కడ వివిధ రంగులు ఉత్పత్తి అయ్యి వృద్ధి పొంది , వాతావరణంలో ధాతువు పూర్తి సంపూర్ణ ధర్మాన్ని కలిగి ఉంటాయి.

**హెూలీ ఆచారాలు**

ప్రాథమిక పరిశోధనల ప్రకారం 7 శతాబ్దంలో రత్నావళి అనే సంస్కృత నాటకం వలన హెూలీ పండుగ ఉత్సవాలు జరుపుకొన్నారని తెలిసింది. వాస్తవంగా హెూలీ పండుగకు సంవత్సరం పొడవునా ఆచారాలు ఉంటాయి, మొదటగా రంగు పొడిని ఒకరికొకరు పూసుకుంటారు , పొడవైన చిమ్మే గొట్టాలు లేదా చిమ్మే తుపాకుల నుండి రంగు నీటిని జల్లుకుంటారు. ఈ పండుగను చాలా రోజుల ముందుగానే 'హెూలీ మిలన్' లేదా బైతక్స్ ద్వారా జరుపుకొన్నారు, సంగీత కచేరీల ద్వారా అనగా పండుగకు సంబంధించిన పాటలను , రాధా , కృష్ణ పురాణ ప్రేమ కథ గురించి పాటలు పాడేవారుబీ ముఖ్యంగా జానపద పాటలు అనగా "హెూరి" పాటలను పాడేవారు. కొన్ని సంప్రదాయక జానపద పాటలు ఆజ్ బిరాజ్ మే హెూలీ రే రాసియా కొన్ని తరాల నుండి ఇప్పటి వరకు కూడా ఉన్నాయి. ఆహార తయారీ చాలా రోజుల ముందు నుండే ప్రారంభిస్తారు, హెూలీ పండుగ సమయాన వచ్చిన అతిథులకు గుజియా అప్పడాలు, కంజి , మల్పాస్, మథిరి, పురాన్ పొలి, దాహి బదాస్ వంటి వివిధ రకాలైన ఫలహారాలను వడ్డిస్తారు. హెూలీ రోజు రాత్రి, గంజాయిని (కేనబిస్) తీసుకొని మైకంతో ఊగుతారు.

**హెూలిక దహన్: హెూలీ భోగి మంటలు**

**ఉదయపూర్ లో హెూలీ మంటలు.**

ఈ పండుగ యొక్క ప్రధాన ఘట్టం మండుచున్న హెూలీ మంటలు లేదా హెూలీక. అంతేకాక కొందరి ఉద్దేశ్యం ప్రకారం రాక్షసి హెూలిక, హెూలక , పూతన వంటి రాక్షసుల దహనం లేదా మదన్‌ను దహనం అని సంప్రదాయ హెూలీ మంటల మూలాన్ని తెలుపుతాయి. హిందూ పురాణాల ప్రకారం భక్త ప్రహ్లాదున్ని చంపడానికి ప్రయత్నం చేసిన హిరణ్యకశ్యపుని చెల్లెలైన హెూలిక అనే రాక్షసి దహనానికి సంకేతంగా సంప్రదాయ భోగి మంటలను నిర్వహిస్తారు. ఎలాగంటే విజయదశమి రోజున రావణుడిని ప్రతిమను దహనం చేసినట్లుగా ఈ పండుగ రోజు కూడా ప్రతిమను దహనం చేస్తారు, ప్రపంచ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో రాక్షసుల పరాక్రమం హెూలిక దహనంతో అంతం అయిందని దీని అర్థం, ఈ విధంగా ప్రతిమలను దహనం చేయడం ప్రస్తుతం కనిపించడం లేదు కొంత మంది ఏదో సూచనప్రాయంగా చేస్తున్నారు, కానీ ఇప్పటికి కూడా కొన్ని ప్రాంతాలు మినహా బ్రజ ప్రాంతాలలో, కర్రలను కుప్పగా పోగు చేసి ప్రజలు ఎక్కువగా తిరిగే కూడళ్ళలో లేదా వీధి చివరలో ప్రతిమలను దహనం చేస్తారు. సంప్రదాయమైన పూజలు అయిన తరువాత ప్రజలు మంటలకు ప్రదక్షిణ లు చేస్తారు.తరువాత రోజు ఈ విజయాన్ని దుల్?హెండి రోజుగా ఘనంగా జరపుకొంటారు.

**దుల్ హెండి**

ముఖ్యముగా సంబరాలను అబీర్, గులాల్‌లను లాంటి సాధ్యమైన అన్ని రంగులతో జరుపుకొంటారు.తరువాత రంగు నీటిని చిమ్మే గొట్టాల ద్వారా ఒకరిపై ఒకరు జల్లుకొంటారు. ఈ రంగు నీటిని తెసు పుష్పాన్ని ఉపయోగించి తయారు చేస్తారు, దీనిని మొదటగా వృక్షం నుండి సేకరిస్తారు, ఎండలో ఎండబెడతారు, వాటిని నూరిన తరువాత నారింజ-పసుపు రంగులోకి మారుటకు నీరుని కలుపుతారు. ఇప్పుడు మరో సంప్రదాయకమైన హెూలీ పండుగను తరచుగా చూస్తున్నాము, ఎరుపు రంగు పొడితో ఉన్న గోళాకార వస్తువును విసురుకుంటారు, అది వారికి తగిలిన వెంటనే పగిలి, వారిపై పొడి వెదజల్లుతుంది.

**ప్రాంతీయ ఆచారాలు , ఉత్సవాలు**

దోల్-పూర్ణిమ (రంగ్ పంచమి) రంగుల యొక్క పండుగను విందులతో ఉల్లాసంగా జరుపుకొంటారు. ఆ రోజు, ప్రజలు తెల్లని దుస్తులను ధరించి బయటికి వస్తారు, ఏ ప్రదేశములో అయితే ఆడాలనుకుంటున్నారో ఆ ప్రదేశంలోకి అందరూ వచ్చి ఉల్లాసంగా గడుపుతారు.

**ఆంధ్రప్రదేశ్**

పట్టణాలలో స్వల్పస్థాయిలో జరుపుకుంటారు

**తెలంగాణ**

హైదరాబాదు, ఇతర జిల్లాలో ఇది ప్రముఖంగా జరుపుకుంటారు.

**పంజాబ్**

పంజాబ్‌లో సిక్కులు కూడా ఈ పండుగను జరుపుకుంటారు. ఇక్కడ హెూలీని హెూలా మోహల్లా అంటారు.ఈ పండుగను భారీ ఎత్తున జరుపుకొంటారు. వాస్తవానికి, భారత దేశ మొత్తంలో ఆనంద్‌పూర్ సాహిబ్ లో జరిగే హెూలీ ఉత్సవం చాలా పేరు గడించింది. విదేశాల నుండి కూడా ప్రజలు పంజాబ్‌కు వచ్చి వారి సంప్రదాయ పద్ధతిలో హెూలీ పండుగను జరుపుకొంటారు.

**ఉత్తర్ ప్రదేశ్**

హెూలీ పండుగకు బర్సాన ప్రదేశం చాలా ప్రసిద్ధి.ఇక్కడ రాధా రాణి ఆలయంలో లాత్ మార్ హెూలీ అనే క్రీడను ఆడతారు. లాత్ మార్ హెూలీలో కొన్ని వేల మంది సాక్షిగా స్త్రీలు పురుషులను కర్రలతో కొడతారు, హెూలీ పాటలను పాడుకుంటూ, పెద్దగా శ్రీ రాదే లేదా శ్రీ కృష్ణ అంటూ పాడతారు. పరిశుద్ధమైన బ్రజ్ భాషలో బ్రజ్ మండలం హెూలీ పాటలను పాడతారు. బర్సానాలో హెూలీ రోజున స్త్రీలు పురుషులను కర్రలతో వెంబడిస్తారు. పురుషులు రెచ్చగొట్టే పాటలు పాడుతూ స్త్రీలను ఆకర్షించడానికి ప్రయత్నిస్తారు. తరువాత స్త్రీలు కోపంతో వెళ్లి పురుషులను లాఠీలు అనే పొడవైన కర్రలను ఉపయోగించి కొడతారు పురుషులు వారితో ఉన్న డాలుతో కాపాడుకొంటారు. యు.పి సుల్తాన్పూర్‌లో హెూలీ సరదాగా ఉంటుంది. అన్ని గ్రామాలు కలసి ఉత్సాహంగా జరుపుకొంటారు. భగవంతుడైన కృష్ణుడి జన్మ స్థలం అయిన మథురలో, బృందావన్లో హెూలీ రోజు ప్రత్యేకమైన పూజలు చేస్తారు, పండుగ చివరి 16 రోజులు, సంప్రదాయక పద్ధతులలో ఆచార వ్యవహారాలతో భగవంతుడైన కృష్ణుడిని పూజిస్తారు .మథుర, బృందావన్, బర్సానాలలో హెూలీ జరుపుకొన్నట్లు బ్రజ్ ప్రాంతంలో, దాని సమీప ప్రాంతాలైన హత్రాస్, ఆలీగర్, ఆగ్రాలలో కూడా కొంచెం అదేవిధంగా జరుపుకొంటారు. ఉత్తరప్రదేశ్‌కు ఉత్తర తూర్పు జిల్లా గోరఖ్‌పూర్‌లో, హెూలీ రోజు ఉదయాన ప్రత్యేకమైన పూజలను నిర్వహిస్తారు.హెూలీ రోజును సంతోషకరమైన, సంవత్సరంలో సౌభాగ్యవంతమైన దినంగా ప్రజలు భావిస్తారు. దీనినే హెూలీ మిలన్ అని అంటారు.ఈ రోజు ప్రజలు ప్రతి ఇంటిని దర్శించి, హెూలీ పాటలను పాడుతూ, రంగు పొడిని (అబీర్) పూస్తూ వారి కృతజ్ఞతా భావాన్ని చాటుకుంటారు. హెూలీ హిందూ పంచాంగ నెల ఫాల్గునం చివరి రోజున వస్తుంది కాబట్టి దీన్ని సంవత్సర ముగింపుగా కూడా భావిస్తారు. ప్రజలు క్రొత్త సంవత్సర హిందూ పంచాంగం (పంచాంగ్) ప్రకారం హెూలీ రోజు సాయంకాలమే రాబోవు సంవత్సరములో హెూలీ కొరకు ప్రణాళికలను ప్రారంభిస్తారు అని అన్నారు.

---

# గంజాయి అమ్ముతున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

### -మాటు వేసి పట్టుకున్న పోలీసులు




తరంగాలు-హైదరాబాద్,

హైదరాబాద్‌లో గంజాయి అమ్ముతున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి రూ. 55 వేల విలువ చేసే 1.8 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మాదాపూర్ ఏరియాలో గంజాయి అమ్ముతున్నట్టు సమాచారం అందుకున్న బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు రైడ్ చేశారు. మాదాపూర్ ఖాన్ మెట్ లోని శ్రీకర కొలీవ్ హాస్పిటల్ లో నెట్వర్క్ ఇంజనీర్ గా పని చేసే యాపుగంటి ఫణి కిరణ్ అనే వ్యక్తి నుంచి 1.8 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఫణిపై కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. ఫణికుమార్ ఏపీ రాష్ట్రం రావులపాలెంకు చెందినవాడని తెలిసింది. ఆరు నెలల క్రితం హైదరాబాద్‌కు వచ్చి మాదాపూర్ పీఎస్ పరిధిలోని ఖానామెట్‌లోని ప్రయివేట్ హాస్టల్‌లో ఉంటున్నాడు. గతంలో ఆదిబట్ల పీఎస్ పరిధిలో ఎన్డీపీఎస్ కేసులోఅరెస్ట్ అయ్యాడు.

# పొన్నంను బర్తరఫ్ చేయాలి

### -బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి డిమాండ్



తరంగాలు--హుజూరాబాద్

మంత్రి పొన్నం ప్రభాకర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఫైరయ్యారు. సమస్యలపై ప్రజలు ఫోన్ చేస్తే కూడా ఇష్టానుసారం మాట్లాడుతున్నాడని.. ఆరు గ్యారెంటీలకు తోడుగా ఆయన బూతులను ఏడో గ్యారెంటీగా ఇస్తున్నాడని కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్ పిచ్చి పిచ్చిగా వ్యవహరిస్తున్నారని.. ఆయనను అవేశం స్టార్ గా మారరని ఎద్దేవా చేశారు. కల్యాణలక్ష్మి చెక్కులు తనతో పంపిణీ చేయవద్దని పొన్నం ఎమ్మార్వోలతో మాట్లాడిన ఆడియోలు బయటకు వచ్చాయని.. అలాంటి మాటలు సిగ్గు చేటని విమర్శించారు. ఆర్డీవోపై చర్యలు తీసుకుంటే మంత్రి పొన్నంపై కూడా చర్యలు తీసుకుని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్డీవో, ఎమ్మార్వోలకు తన నుండి ఒక్క ఫోన్ కాల్ వచ్చినట్లు ఉన్నా.. తాను ఎలాంటి ఛాలెంజ్ కైనా సిద్ధమని కౌశిక్ సవాల్ విసిరారు. ఈ ఆవేశం స్టార్ కు మంత్రి పదవి కుక్కకి బొక్క దొరికినట్టుగా ఉందన్నారు. దానం నాగేందర్ పార్టీ మారడంపై స్పీకర్ ఫిర్యాదు చేశామని.. అయినా, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా దానం నాగేందర్ ని ప్రకటించారని అన్నారు. ఇప్పటికైనా దానం నాగేందర్ పై చర్యలు తీసుకోవాలని స్పీకర్ ను కోరుతున్నట్లు పాడి కౌశిక్ రెడ్డి చెప్పారు.

# పి.గన్నవరం, పోలవరం జనసేన అభ్యర్థుల ఖరారు

### -గిడ్డి సత్యనారాయణ, బాలరాజులకు టిక్కెట్ల కేటాయింపు
### -ఎపి భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలని పవన్ వెల్లడి

తరంగాలు-అమరావతి,



అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం, పోలవరం అసెంబ్లీ అభ్యర్థులను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఖరారు చేశారు. గిడ్డి సత్యనారాయణ పి.గన్నవరం, బాలరాజును పోలవరం నుంచి ఎంపిక చేశారు. తెలుగుదేశం, బీజేపీ, జనసేన పొత్తులో భాగంగా తొలుత పి.గన్నవరం టికెట్‌ను టీడీపీకు కేటాయించిన విషయం తెలిసిందే. మహాసేన రాజేశ్‌ను అభ్యర్థిగా ఖరారు చేశారు. ఆ తర్వాత జరిగిన పరిణామాలతో ఆ సీటును జనసేనకు కేటాయించారు. పి.గన్నవరం నియోజకవర్గ నేతలతో శనివారం జనసేన కార్యాలయంలో పవన్ సమావేశం నిర్వహించారు. పి.గన్నవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ గిడ్డి సత్యనారాయణకు ఎన్నికల నియమావళి, నిబంధనలతో కూడిన పత్రాలను అందజేశారు. అభ్యర్థులను ప్రకటించిన అనంతరం పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలు ఏపీ దశదిశను నిర్దేశించేవని.. ప్రతి స్థానం కీలకమేనని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ నేతలు దౌర్జన్యాలు, అక్రమాలకు పాల్పడి కనీసం నామినేషన్ వేసే పరిస్థితి కూడా లేకుండా చేశారని అన్నారు. వాటిని తట్టుకొని పి.గన్నవరం నియోజకవర్గంలో జనసేన నాయకులు అంతా ఒక మాట మీద నిలబడ్డారని చెప్పారు. స్థానిక రాజకీయ పరిణామాలకు అనుగుణంగా ఇతర పక్షాలతో కలసి సత్తా చాటారని తెలిపారు. ఇదే స్ఫూర్తిని సార్వత్రిక ఎన్నికల్లో కూడా కొనసాగించాలని చెప్పారు. పి.గన్నవరం నియోజకవర్గంలో ఖచ్చితంగా జనసేన గెలుస్తుందని పవన్ కళ్యాణ్ ధీమా వ్యక్తం చేశారు.



## శ్రీరామనవమికి బాలీవుడ్ రామాయణపై ప్రకటన

యానిమల్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత బాలీవుడ్ హీరో రణబీర్ కపూర్ నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ రామాయణం. భారతీయ ఇతిహాసం ఆధారంగా రానున్న ఈ సినిమాకు దంగల్ ఫేమ్ నితేష్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా.. రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, శాండల్‌వుడ్ స్టార్ యష్ రావణుడిగా నటించనున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్నట్లు సమాచారం. ఇదిలావుంటే తాజాగా ఈ ప్రాజెక్ట్ సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. లేటెస్ట్ అప్‌డేట్ ప్రకారం ఏప్రిల్ 17న శ్రీరామ నవమి రోజున ఈ సినిమాను అధికారికంగా ప్రకటించనున్నట్లు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు టాక్. వచ్చే నెలలో ముంబైలో షూటింగ్ ప్రారంభమవుతుందని.. అలాగే ఈ ప్రాజెక్ట్ యొక్క మొదటి భాగాన్ని 2025 దీపావళికి విడుదల చేయడానికి ఎ÷-లాన్ చేయనున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ ప్రాజెక్ట్‌లో సన్నీ డియోల్, రకుల్ ప్రీత్ సింగ్, లారా దత్తా తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.



## రాధాకృష్ణ దర్శకత్వంలో గోపీచంద్

టాలీవుడ్ నటుడు గోపీచంద్ మరో సాహసం చేయబోతున్నాడు. ప్రభాస్‌కు 'రాధేశ్యామ్' వంటి భారీ డిజాస్టర్ సినిమాను ఇచ్చిన రాధాకృష్ణతో తన తర్వాతి సినిమా చేయనున్నాడు. రాధాకృష్ణ దర్శకుడిగా పరిచయం అయ్యింది గోపీచంద్ సినిమాతో అన్న విషయం తెలిసిందే. రాధాకృష్ణ దర్శకత్వంలో గోపీచంద్ హీరోగా వచ్చిన చిత్రం జిల్. యూవీ క్రియేషన్స్ నిర్మించిన ఈ చిత్రం 2015లో విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. ఇక ఈ సినిమా ఇచ్చిన విజయంతో ప్రభాస్‌తో రాధేశ్యామ్ సినిమా చేశాడు రాధాకృష్ణ. కానీ ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద అట్టర్ ప్లాప్‌గా నిలిచింది. అయితే చాలారోజుల తర్వాత రాధాకృష్ణ ఓ సినిమా చేయబోతుండగా.. ఈ మూవీలో గోపీచంద్ హీరోగా నటించనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ మూవీ స్టోరీ లైన్‌ను గోపీచంద్‌కు వినిపించగా అతడు ఓకే చేసినట్లు టాక్. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ ప్రాజెక్ట్‌ను కూడా యూవీ క్రియేషన్స్ నిర్మించనుంది.



## మళ్లీ సినిమాలతో బిజీగా సాయిపల్లవి



సాయిపల్లవి నిజంగా టిపికల్ సౌతిండియన్. తను అందరిలాంటి ఆడపిల్ల కాదు. ఆమెలోని ఆత్మవిశ్వాసం.. ఆత్మగౌరవం.. నిజాయితీ.. ఆమె అందాన్ని రెట్టింపు చేస్తుంటాయి. సాటి తారలతో నిలబడితే ధృవతారగా మెరిసిపోతుంటుంది తను. అందుకే ఆమెకు అంతమంది అభిమానులు. 'గార్గి' తర్వాత సినిమాలకు విరామం ఇచ్చి, దేశంలోని పుణ్యక్షేత్రాలన్నీ తిరిగొచ్చిన ఈ బంగారుబొమ్మ.. ఇప్పుడిప్పుడే నిదానంగా మళ్లీ సినిమాలకు సైన్ చేస్తున్నది. తెలుగులో నాగచైతన్య 'తండేల్', తమిళంలో శివకార్తికేయన్ సినిమా ఇప్పటికే ఓకే చేసింది. అమీర్‌ఖాన్ కొడుకు హీరోగా రూపొందుతోన్న సినిమా ద్వారా బాలీవుడ్‌లో అరంగేట్రం చేయనున్నది. ఇక నితేశ్ తివారీ దర్శకత్వంలో రూపొందుతోన్న 'రామాయణం'లో సీతగా నటిస్తున్న విషయం తెలిసిందే. మొత్తంగా మళ్లీ సాయిపల్లవి బిజీబిజీ అయిపోయింది. ఇక అసలు విషయానికొస్తే.. నటిగా ఇప్పటికే అన్ని వర్గాల ప్రేక్షకులనూ మెప్పించిన సాయిపల్లవి, త్వరలో మెగా ఫోన్ పట్టనుందట. ఈ విషయాన్ని స్వయంగా ఆమే తెలిపింది. 'నాకు డైరెక్షన్ చేయాలనే ఆలోచన ఉంది. దానికోసం నా అభిరుచికీ, ఆలోచనకూ తగ్గట్టు ఓ కథ కూడా రాసుకుంటున్నాను. ప్రస్తుతం అది ఆలోచన మాత్రమే. మరి నా కథకు నిర్మాతలెవరో నాకే తెలియదు. నాకు తెలిశాక మీకు చెబుతా' అంటూ అందంగా నవ్వేసింది సాయిపల్లవి శంతామరై.

## ఫ్యామిలీ స్టార్ మూవీ ప్రమోషన్స్ షురూ

రౌడీ హీరో విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్'. గీతగోవిందం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాళ్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తుండగా.. ఎస్‌వీసీ బ్యానర్‌లో వస్తున్న 54వ చిత్రమిది. ఈ సినిమా ఏప్రిల్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రయూనిట్ ప్రమోషన్స్ షూరు చేసింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు ఫస్ట్ సింగిల్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే ఈ మూవీలో మృణాళ్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే మృణాళ్ కాకుండా మరో కొత్త కథనాయిక ఈ సినిమాలో నటిస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో అమెరికన్ నటి 'మరిస్సా రోజ్ గార్డన్' ముఖ్య పాత్రలో నటించనున్నట్లు తెలుస్తుంది. అలాగే మజిలీ మూవీ హీరోయిన్ 'దివ్యాంశ కౌశిక్' ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ది గ్రేవ్, బ్లడ్ అండ్ బోన్, బ్లాక్ హార్ట్, వైల్డ్ సిటీ లాంటి చిత్రాలు మరిస్సాకి మంచి పేరు తెచ్చాయి. మైండ్ ఓవర్ మర్డర్ అనే టీవీ సిరీస్ కూడా ఆమెకి మంచి గుర్తింపు తీసుకోచ్చింది. కుటుంబ బాగోగులు చూసుకునే ఫ్యామిలీ మ్యాన్‌గా, బయట రౌడీల బెండు తీసే పవర్‌ఫుల్ మ్యాన్‌గా విజయ్ దేవకొండ ఈ సినిమాలో కనిపించనున్నారు. కూల్ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరించనున్న ఈ చిత్రానికి
సినిమాటోగ్రాఫర్ కేయూ మోహనన్,
సంగీతం: గోపీ సుందర్.



## ఓటిటి బిజినెస్‌లోకి ఎన్టీఆర్

టాలీవుడ్ స్టార్ హీరోలు సినిమాలే కాకుండా ఇతర బిజినెస్‌ల్లోకి ఎంటర్ అవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మహేష్ బాబు, విజయ్ దేవరకొండ, అల్లు అర్జున్ థియేటర్ బిజినెస్‌లోకి ఎంట్రీ ఇచ్చి సక్సెస్ సాధించారు. అయితే తాజాగా మరో స్టార్ హీరో మూవీ బిజినెస్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఓటీటీ బిజినెస్‌లోకి ఎంటర్ అవుతున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఓ ఓటీటీ సంస్థ తారక్ కు భారీ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఓటీటీకి చెందిన నిర్వహాకులు టాక్ షో ఒకటి ప్రారంభిస్తున్నామని దీనికి హోస్ట్ గా తారక్ వ్యవహరించాలని కోరినట్లు టాక్. అయితే ఈ షోకు రెమ్యునరేషన్ ఇవ్వడమా లేదా ఓటీటీలో భాగస్వామ్యం ఇవ్వడమా అనే దానిపై చర్చ జరుగుతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై తారక్ నుంచే రెస్పాన్స్ రావాల్సి ఉంది. సినిమాల విషయానికి వస్తే.. తారక్ ప్రస్తుతం కొరటాల శివతో దేవర అనే సినిమా చేస్తున్నాడు. ఈ చిత్ర దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా అనంతరం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నాడు తారక్

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**